ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts


సంపుటి - 02 సంచిక -305 పేజీలు - 8 వెల - 03/- గురువారం19 ఫిబ్రవరి 2026

## రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల..



- తెలంగాణలో రెండు స్థానాలకు ఎన్నికలు
- 10 రాష్ట్రాల్లోని 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు
- ఈ నెల 26న నోటిఫికేషన్ విడుదల
- మార్చి 16న ఎన్నికలు, అదే రోజు ఓట్ల లెక్కింపు

## దేశీయంగా హామర్ క్షిపణులు ఉత్పత్తి



- ఇప్పటికే రష్యా సహకారంతో బ్రహ్మోస్ క్షిపణులను తయారు చేస్తున్న ఇండియా
- తాజాగా ఫ్రాన్స్ సహకారంతో హామర్ క్షిపణులను తయారు చేయనున్న భారత్
- ఆపరేషన్ సిందూర్ సమయంలో హామర్ క్షిపణులను వాడిన ఇండియా

## దేశం పరువు తీశారు

### చైనా రోబోను మనదిగా చూపించి అవమానించారు..



- చైనా మీడియా ఎగతాళి చేస్తోంది: రాహుల్ గాంధీ
- ఏఐ ఇంపాక్ట్ సదస్సులో గల్గోటియాస్ వర్సిటీ స్టాల్ ఏర్పాటు
- చైనా అభివృద్ధి చేసిన రోబోను తమదిగా పేర్కొంటూ స్టాల్‌లో ప్రదర్శన
- కేంద్రం పీఆర్ స్టంట్స్ చేస్తోందని రాహుల్ గాంధీ ఆగ్రహం
- చైనా అభివృద్ధి చేసిన రోబోను మనదిగా చూపించారని ఆగ్రహం

## విశాఖ తీరంలో నౌకాదళ బలం

### ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించిన రాష్ట్రపతి

**-ముర్ముతో పాటు పాల్గొన్న గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం**

**విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ**





విశాఖపట్నం **ఫిబ్రవరి 18, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** దేశ తీర ప్రాంత ప్రయోజనాలు కాపాడటంలో నేవీది కీలకపాత్ర అని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. సముద్ర వాణిజ్యంలో సైతం నేవీ సుస్థిరత తీసుకొచ్చిందని పేర్కొన్నారు. విశాఖపట్నం తీరం వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) బుధవారం ప్రారంభమయ్యాయి. బుధవారం ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మిగతా 2లో...

## గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత

**: ముంబయి 'క్లైమెట్ వీక్' సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్ **ఫిబ్రవరి 18, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** ప్రపంచ పరిరక్షణకు గ్రీన్ఎనర్జీ కీలకమని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రీన్ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నట్టు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో దీన్ని ప్రోత్స హిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో 30 లక్షలకుపైగా పంప్‌సెట్లు, దాదాపు 50 లక్షల గృహాలకుమిగతా 2లో...

## సాంకేతిక పరివర్తనకు భారత్ నాంది

- భారత్ ఒక గొప్ప సాంకేతిక పరివర్తన దశలో ఉందన్న సుందర్ పిచాయ్
- దేశ భవిష్యత్తును ఏఐ నిర్దేశించబోతోందని ఉద్ఘాటన
- ప్రధాని మోదీతో భేటీ, ఏఐపై సహకారానికి చర్చలు
- గూగుల్ జెమినైకి భారత్ అతిపెద్ద మార్కెట్లలో ఒకటి అని వెల్లడి
- అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌తో కలిసి విద్యార్థులకు కోడింగ్, రోబోటిక్స్



భారతదేశం ఒక గొప్ప సాంకేతిక పరివర్తనకు నాంది పలుకుతోందని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కీలక పాత్ర పోషించనుందని ఆల్ఫాబెట్, గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ అన్నారు. ప్రస్తుత దశను పరివర్తన సమయంగా ఆయన అభివర్ణించారు. బుధవారం ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, "ఇది టెక్నాలజీ, ఆవిష్కరణలు, మరియు ఏఐ విస్తృత వినియోగంతో నడిచే ఒక దశాబ్ద కాలపు మార్పుకు నాందిలా అనిపిస్తోంది" అని పేర్కొన్నారు. 2లో...



## ఎట్టకేలకు బయటికి

- అంబటి రాంబాబుకు బెయిల్.. కస్టడీ పిటిషన్ కొట్టివేత
- సంక్రాంతి లక్కీడ్రా కేసు
- బెయిల్ రావడంతో జైలు నుంచి విడుదల కానున్న అంబటి
- జనవరి 31 నుంచి జైల్లో ఉన్న వైసీపీ మాజీ మంత్రి



## ఇందాపూర్‌తో చీకటి ఒప్పందం: బొత్స

'దేవదేవుడి ప్రసాదంపై టీడీపీ అసత్యాలు ప్రచారం చేసింది. ప్రసాదంలో ఎలాంటి కొవ్వు లేదని సీబీఐ తేల్చింది' అని బొత్స సత్యనారాయణ తెలిపారు. అమరావతి అసెంబ్లీ మీడియా పాయంట్‌లో ఆయన మాట్లాడారు. 'హెరిటేజ్ సంస్థ ఇందాపూర్‌తో చీకటి ఒప్పందం చేసుకుంది. దోచుకోవడమే హెరిటేజ్ ఆలోచన. ఎందుకు సభలో చర్చించడానికి ఈ ప్రభుత్వానికి భయం? బడ్జెట్‌తోపాటు ఇందాపూర్‌పైనా సభలో చర్చించాలి' అని డిమాండ్ చేశారు.

## ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచిన కేంద్రం.

**మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని కూని చేసిన బిజెపి.**

**..ఏపీసిసిచీఫ్ వైయస్ షర్మిల రెడ్డి.**



శిరివెళ్ల **ఫిబ్రవరి 18, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** పేదరిక నిర్మూలన కోసం శ్రమజీవుల వలసల నివారణ కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెడితే కేంద్ర బిజెపి ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఖూనీ చేసిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి పేర్కొన్నారు మండల కేంద్రంలోని రుద్రవరం టర్నింగ్ సర్కిల్ లో ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా బుధవారం వైయస్ షర్మిల రెడ్డి ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ లో నాటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎన్నో అద్భుతమైన సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టగా ఇంజనీరింగ్ డాక్టర్ లాంటి పెద్ద పెద్ద చదువులు చదువుకోగలిగారని లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు లక్షలాది రూపాయల రుణమాఫీ ప్రకటించిన ఏకైక కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వైయస్సార్ ఒకరేనని అన్నారు. మిగతా 2లో...

## చెరువులో శవమై తేలిన నిందితుడు

- అన్నమయ్య జిల్లాలో ఏడేళ్ల బాలికపై అత్యాచారం, హత్య
- పోలీస్ కస్టడీ నుంచి తప్పించుకున్న నిందితుడు కులవర్ధన్
- కనసానిపల్లి చెరువులో శవమై తేలిన నిందితుడు
- ఇది ఆత్మహత్యేనని ప్రాథమికంగా భావిస్తున్న పోలీసులు



అన్నమయ్య **ఫిబ్రవరి 18, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లాలో ఏడేళ్ల బాలికపై అత్యాచారం, హత్య కేసులో నిందితుడు పోలీసుల కస్టడీ నుంచి తప్పించుకుని, ఆ తర్వాత చెరువులో శవమై తేలాడు. మిగతా 2లో...

## శనగల కొనుగోళ్ల ప్రారంభం

- 94,500 మెట్రిక్ టన్నుల శనగల సేకరణకు నిర్ణయం
- రైతు సేవా కేంద్రాల ద్వారా పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ
- కొనుగోలు చేసిన 15 రోజుల్లోనే రైతు ఖాతాల్లోకి నగదు జమ



**అమరావతి ఫిబ్రవరి 18, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లోని శనగ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా 2025-26 రబీ సీజన్‌కు సంబంధించి శనగల కొనుగోలు ప్రక్రియను నేటి నుంచే రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభిస్తున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ ధరల మద్దతు పథకం కింద మొత్తం 94,500 మెట్రిక్ టన్నుల శనగలను సేకరించాలనిమిగతా 2లో...

# రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల..

**ఢిల్లీ ఫిబ్రవరి 18, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. తెలంగాణలోని రెండు స్థానాలు సహా 10 రాష్ట్రాల్లో 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 26వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్, మార్చి 16న ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపింది. తెలంగాణ నుంచి సురేశ్ రెడ్డి, అభిషేక్ సింఘ్వీలతో పాటు 37 మంది పదవీ కాలం ఏప్రిల్ నెలతో ముగియనుంది.

మహారాష్ట్రలో 7, ఒడిశా 4, తమిళనాడు 6, పశ్చిమ బెంగాల్ 5, అసోం 3, బీహార్ 5, ఛత్తీస్‌గఢ్ 2, హర్యానా 2, హిమాచల్ ప్రదేశ్ 1, తెలంగాణలో 2 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 26న నోటిఫికేషన్ విడుదల, మార్చి 5 నామినేషన్ దాఖలు చేయడానికి చివరి గడువు, మార్చి 16న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్, అదేరోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు నిర్వహిస్తారు.

# దేశీయంగా హామర్ క్షిపణులు ఉత్పత్తి

**ఢిల్లీ ఫిబ్రవరి 18, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

మేకిన్ ఇండియాలో భాగంగా ఇప్పటికే భారత్ పలు ఆయుధాలను సొంతంగా తయారు చేస్తోంది. రష్యా సమన్వయంతో శత్రు భయంకర బ్రహ్మోస్ క్షిపణులను ఇండియా తయారు చేస్తున్న సంగతి తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ సమయంలో బ్రహ్మోస్ క్షిపణుల దెబ్బకు పాకిస్థాన్ బెంబేలెత్తిపోయింది. తాజాగా భారత్ మరో ముందడుకు వేసింది. ఫ్రాన్స్ సహకారంతో భారత్ దేశీయంగా హ్యామర్ క్షిపణులను తయారు చేయనుంది. ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ ప్రధాని మోదీ మధ్య దీనిపై ఒప్పందం కుదిరింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ ఈ క్షిపణులను కూడా వాడింది.

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వద్ద ఉన్న రఫేల్ యుద్ధ విమానాలకు హామర్ క్షిపణులను జోడించారు. తాజాగా మరో 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు భారత రక్షణ శాఖ క్లియరెన్స్ ఇచ్చింది. వీటికోసం అదనంగా హామర్ క్షిపణులు తయారు చేయాల్సి ఉంటుంది. స్వదేశీ తేజస్ యుద్ధ విమానాలకు కూడా ఈ క్షిపణులను జోడించనున్నారు. ఈ క్షిపణులను ఇండియాలోనే భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్), ఫ్రాన్స్‌కు చెందిన సఫ్రాన్ సంయుక్తంగా తయారు చేయనున్నాయి.

మేకిన్ ఇండియా ప్రోగ్రామ్‌లో భాగంగా హెచ్125 హెలికాప్టర్లను కూడా స్వదేశీయంగా తయారు చేయనున్నారు. కర్నాటకలోని వేమగాల్‌లో అసెంబ్లింగ్ యూనిట్ ప్రారంభమైంది. వీటిని యూరోపియన్ సంస్థ ఎయిర్‌బస్, భారత్‌కు చెందిన టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సంయుక్తంగా తయారు చేస్తున్నాయి. ఇది లైట్ మల్టీరోల్ హెలికాప్టర్. మంచు పర్వతాల్లోనూ సత్తా చాటుతుంది. హిమాలయాల్లోని ఎవరెస్ట్ శిఖరం అంత ఎత్తు వరకు ఇది ఎగరగలదు.

# శనగల కొనుగోళ్ల ప్రారంభం

నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ నుంచి ఆదేశాలు అందాయని, నాఫెడ్, ఎన్‌సీసీఎఫ్ సంస్థల ద్వారా ఈ కొనుగోళ్లు జరుగుతాయని వివరించారు. కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేసేందుకు అన్ని జిల్లాల్లో సీఎం యాప్ ద్వారా పర్యవేక్షణ ఉంటుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ప్రతి జిల్లాలో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటైన జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీలు ఈ సేకరణను పర్యవేక్షిస్తాయని తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన, మార్కెటింగ్, ఏపీ మార్క్‌ఫెడ్ వంటి అన్ని శాఖల సమన్వయంతో నేరుగా రైతు సేవా కేంద్రాల్లోనే కొనుగోళ్లను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రక్రియలో పూర్తి పారదర్శకత కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, స్వయం సహాయక సంఘాలను కూడా భాగస్వామ్యం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3.25 లక్షల హెక్టార్లలో శనగ పంట సాగు చేయగా, దాదాపు 3.77 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రైతులు తమ పంటను విక్రయించేందుకు సమీపంలోని రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. పంట కొనుగోలు చేసిన 15 రోజుల లోపే డబ్బులు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. రైతుల సంక్షేమానికి తమ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని అచ్చెన్నాయుడు పునరుద్ఘాటించారు.

# ఎట్టకేలకు బయటికి

## అంబటి రాంబాబుకు బెయిల్.. -కస్టడీ పిటిషన్ కొట్టివేత

**అమరావతి ఫిబ్రవరి 18, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

2023 సంక్రాంతి లక్కీ డ్రా కేసులో మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత అంబటి రాంబాబుకు గుంటూరు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అంబటిని కస్టడీకి కోరుతూ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు డిస్మిస్ చేసింది. ఈ క్రమంలో, జనవరి 31 నుంచి రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న అంబటి ఇప్పుడు బయటకు రావడం ఖాయమైంది.ఇటీవల మరో రెండు కేసుల్లో అంబటికి బెయిల్ మంజూరు అయిన తర్వాత... ఆయనపై సంక్రాంతి లక్కీ డ్రా కేసులో పీటీ వారెంట్ జారీ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ కేసులో కూడా గుంటూరు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దాంతో అంబటి జైలు నుంచి విడుదల కానున్నారు. ఈ నేపథ్యంలో, వైసీపీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. అంబటిపై సంక్రాంతి లక్కీ డ్రా కేసును ఒక జనసేన నాయకుడు పెట్టిన సంగతి తెలిసిందే.. జైలు నుంచి విడుదైలన అనంతరం అంబటి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నా ఇంటిపై దాడి చేశారు. నన్ను హింసించారు. నా భార్య,పిల్లల్ని తరిమారు. నా కార్లను ధ్వంసం చేశారు. నా ఇల్లు తగలబెట్టేందుకు యత్నించారు. ఐ డోంట్ కేర్. బాధితుణ్ని ఇరవై రోజుల పాటు జైలు లోపల పెట్టారు. నిందితులను వదిలేశారు. పార్టీలకు అతీతకంగా దాడిని ఖండించిన వారికి నా కృతజ్ఞతలు. దేవుడున్నాడు. ధర్మమే గెలుస్తోందని అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.

# దేశం పరువు తీశారు

**ఢిల్లీ ఫిబ్రవరి 18, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్' సదస్సులో గ్రేటర్ నోయిడాకు చెందిన గల్గోటియాస్ విశ్వవిద్యాలయం చైనా రోబోడాగ్‌ను తాము అభివృద్ధి చేసినట్లుగా పేర్కొంటూ ఒక స్టాల్‌ను ఏర్పాటు చేసింది. ఈ వివాదం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సదస్సులో నుంచి గల్గోటియాస్ విశ్వవిద్యాలయానికి ఉద్వాసన పలికింది. ఈ వివాదంపై లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ఏఐ ఇంపాక్ట్ సదస్సును అధ్వానంగా నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

భారత్ ప్రతిభను ప్రపంచానికి చూపకుండా పీఆర్ స్టంట్ చేస్తున్నారని ఆరోపించారు. భారతీయుల డేటాను అమ్మకానికి పెట్టి చైనా ఉత్పత్తులతో షో చేస్తున్నారని విమర్శించారు. చైనా అభివృద్ధి చేసిన రోబోలను మనవిగా చూపించి అవమానాలకు గురి చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ సమ్మిట్‌ను ఒక జోక్‌గా మార్చారని మండిపడ్డారు. భారతదేశం ప్రతిభను కనబర్చాల్సిన చోట ఈ తీరు దారుణమని అన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఏఐ సదస్సు ద్వారా ప్రపంచవ్యాప్తంగా దేశాన్ని నవ్వులపాలు చేసిందని అన్నారు. చైనా రోబోలను మనవిగా ప్రదర్శించినందుకు ఆ దేశ మీడియా మనల్ని ఎగతాళి చేస్తోందని అన్నారు. ఇది దేశానికి నిజంగా ఇబ్బందికరమైన పరిణామమని అన్నారు.

# గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత

**(మొదటి పేజి తరువాయి)**

ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. బొగ్గు, సాంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీ వైపు మార్చడమే తమ ప్రధాన లక్ష్య మన్నారు. మహారాష్ట్ర ముంబయి బాంద్రా కుర్లా జియో కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం ఆ ప్రభుత్వం నిర్వహించిన 'క్లైమేట్ వీక్' సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు..కాలుష్య నియంత్రణ, రీసైక్లింగ్, స్థిరశక్తి ఉత్పత్తి పద్ధతులపై నిరంతరం పరిశోధనలను కొనసాగిస్తున్నామన్నారు. హైదరాబాద్‌ను 2034 నాటికి నెట్‌జీరో నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పునరుద్ఘాటించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా తాము కార్బన్ ఫుట్‌ప్రింట్ ఆడిట్ చేపట్టనున్న తొలి భారత నగరంగా హైదరాబాద్ నిలవబోతుందని తెలిపారు. వచ్చే ఐదేండ్లలో కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)లో దాదాపు పరిశ్రమలు ఉండవని స్పష్టం చేశారు. స్వాతంత్ర్యం తర్వాత తొలి నాలుగు దశాబ్దాల్లో విద్యావ్యవస్థ, నీటిపారుదల రంగాలు ప్రాధాన్యతాంశాలుగా ఉన్నాయన్నారు. గ్రామీణ ప్రాథమిక పాఠశాలల నుంచి ఐఐటీ, ఐఐఎం, ఐఐఎస్సీ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. విద్యుత్, సాగునీటికి భారీ ఆనకట్టలను నిర్మించి రైతుల పొలాలను నీటితో అనుసంధానించామని తెలిపారు.

# సాంకేతిక పరివర్తనకు భారత్ నాంది

**(మొదటి పేజీ తరువాయి)**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా లబ్ధి పొందేందుకు భారతదేశం ప్రత్యేకమైన స్థితిలో ఉందని, అయితే ఈ అవకాశంతో పాటు గొప్ప బాధ్యత కూడా ఉంటుందని సుందర్ పిచాయ్ నొక్కిచెప్పారు. ఏఐ పరిశోధనలలో బలమైన పెట్టుబడులు పెట్టాలని, దాని వినియోగాన్ని అన్ని రంగాలకు విస్తరించాలని ఆయన సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ, ఆర్థిక వ్యవస్థలోని ప్రతి విభాగానికి ఏఐ ప్రయోజనాలు చేరేలా పునాది స్థాయి నిర్మాణం జరగాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు.

గత కొన్నేళ్లుగా భారత్ డిజిటల్ రంగంలో అద్భుతమైన పురోగతి సాధించిందని పిచాయ్ ప్రశంసించారు. "భారతీయ వినియోగదారులు వాయిస్ ఆధారిత, ఇమేజ్ ఆధారిత సెర్చ్‌లను ప్రపంచంలోనే అత్యధికంగా స్వీకరిస్తున్నారు. ఇది దేశ ప్రజలు కొత్త టెక్నాలజీలను ఎంత వేగంగా అందిపుచ్చుకుంటున్నారో చూపిస్తోంది," అని ఆయన తెలిపారు. గూగుల్ ఏఐ టూల్ 'జెమిని'కి భారతదేశం అతిపెద్ద మార్కెట్లలో ఒకటిగా నిలవడం, ఇక్కడి వినియోగదారులలో ఏఐ పట్ల పెరుగుతున్న ఆసక్తిని ప్రతిబింబిస్తోందని అన్నారు.ఈ పర్యటనలో భాగంగా, సుందర్ పిచాయ్ ప్రధాని నరేంద్ర మోదీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఏఐ రంగంలో భారత్ సాధిస్తున్న పురోగతి, దేశంలోని ప్రతిభావంతులైన విద్యార్థులు, నిపుణులతో గూగుల్ ఎలా కలిసి పనిచేయగలదనే అంశాలపై వారు చర్చించారు. ఈ భేటీపై ప్రధాని మోదీ స్పందిస్తూ, ఏఐ రంగంలో ప్రభుత్వం, గూగుల్ మధ్య సహకారాన్ని మరింతగా పెంచుకునే అవకాశాలపై పిచాయ్‌తో ఫలవంతమైన చర్చలు జరిపినట్లు తెలిపారు.భవిష్యత్ సాంకేతిక ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయాల్సిన అవసరాన్ని కూడా పిచాయ్ ప్రస్తావించారు. పాఠశాల విద్యార్థులలో చిన్న వయసు నుంచే ఆవిష్కరణ, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో 'అటల్ టింకరింగ్ ల్యాబ్స్'తో కలిసి గూగుల్ పనిచేస్తోందని, తరగతి గదుల్లోకి రోబోటిక్స్, కోడింగ్‌ను తీసుకువెళుతున్నామని వివరించారు. సరైన పెట్టుబడులు, విధానాలు అమలు చేస్తే, భారతదేశ సమగ్ర అభివృద్ధికి, దీర్ఘకాలిక పరివర్తనకు ఏఐ ఒక శక్తివంతమైన సాధనంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# చెరువులో శవమై తేలిన నిందితుడు

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ దారుణ ఘటనకు పాల్పడిన కులవర్ధన్ (30) కురబలకోట మండలం కనసానిపల్లి చెరువులో మరణించి కనిపించడం తీవ్ర కలకలం రేపింది. నిందితుడిని మంగళవారం పోలీస్ వాహనంలో తరలిస్తుండగా తప్పించుకున్నాడని, అతని కోసం గాలింపు చర్యలు చేపట్టగా బుధవారం ఉదయం చెరువులో మృతదేహం లభ్యమైందని జిల్లా ఎస్పీ కె. ధీరజ్ మీడియాకు వెల్లడించారు. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం ఇది ఆత్మహత్యగా భావిస్తున్నామని, నిందితుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని తెలిపారు.వివరాల్లోకి వెళితే, మదనపల్లె పట్టణానికి చెందిన చేనేత కార్మికుడి ఏడేళ్ల కుమార్తె సోమవారం అదృశ్యమైంది. రెండో తరగతి చదువుతున్న ఆ చిన్నారి, పాఠశాలకు సెలవు కావడంతో ఇంటి దగ్గర ఆడుకుంటూ కనిపించకుండా పోయింది. పనుల నుంచి తిరిగి వచ్చిన తల్లిదండ్రులు, కుమార్తె కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన



పోలీసులు, బాధితురాలి పొరుగింట్లో ఉండే కులవర్ధన్‌కు నేరచరిత్ర ఉండటంతో అతనిపై అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు అతని ఇంటికి వెళ్లగా లోపలి నుంచి గడియ పెట్టి ఉండటంతో, కిటికీలోంచి చూడగా నిద్రపోతూ కనిపించాడు.అయితే, బాలిక చివరిసారిగా కులవర్ధన్‌తోనే కనిపించిందని మృతురాలి తాత చెప్పడంతో పోలీసులు మరుసటి రోజు ఉదయం ఇంట్లోకి ప్రవేశించి చూడగా, నీళ్ల డ్రమ్ములో బాలిక మృతదేహం లభ్యమైంది. వెంటనే కులవర్ధన్‌ను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో తప్పించుకు పారిపోయాడు.ఈ దారుణ ఘటనపై స్థానికంగా తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ స్థానికులు జాతీయ రహదారిపై బైఠాయించి గంటల తరబడి రాస్తారోకో నిర్వహించారు. డీఐజీ కోయ ప్రవీణ్ మాట్లాడుతూ, పోస్టుమార్టం నివేదిక ప్రకారం నిందితుడు బాలికపై అత్యాచారం చేసి, ఆ తర్వాత నీటి డ్రమ్ములో ముంచి అత్యంత కిరాతకంగా హత్య చేశాడని వెల్లడించారు. నిందితుడిపై గతంలో సెక్షన్ 324 కింద కేసు నమోదైందని, అది లోక్ అదాలత్‌లో రాజీ అయినట్లు పోలీసులు తెలిపారు. అతను తరచూ మద్యం తాగి అసభ్యంగా ప్రవర్తించేవాడని స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటనపై మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నిందితుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచిన కేంద్రం.

**(మొదటి పేజీ తరువాయి)**

రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండంగా నాడు కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉండగా తీసుకొచ్చిన పథకం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అన్నారు. పేదవాడు కూడా వలసలు పోకుండా నివసించే గ్రామములోనే పనిచేసుకోగలగాలి స్థానికంగా వేతనం తీసుకోగలగాలి తన కుటుంబాన్ని బతికించుకోగలగాలన్న సదుద్దేశంతో బ్రహ్మాండమైన పథకానికి కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టిందాన్నస్తు.

ఉపాధి హామీ పథకం ఎంత అద్భుతమైన పథకం అంటే ప్రపంచంలోనే ఇంత పెద్ద ఎత్తున కోట్ల మందికి ఉపాధి ఇచ్చే పథకము ఇంకొకటి లేదని దేశ విదేశాల నుంచి వచ్చి రీసెర్చ్ చేశారని అన్నారు. కేంద్రంలో పార్టీ 11 సంవత్సరాలుగా బిజెపి పార్టీ అధికారంలో ఉందని మహాత్మా గాంధీని ఆర్ఎస్ఎస్ సభ్యుడు గాడ్సే చంపితే నేడు మహాత్మా గాంధీ పేరు ఉన్న పథకాన్ని కూడా నరేంద్ర మోడీ చంపుతున్నారని వైఎస్ షర్మిల విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు ముఖ్యమంత్రులు గా ఇప్పటికే మన రాష్ట్రం మీద 11 లక్షల కోట్ల అప్పు చేశారని అయినప్పటికీ మన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఉపాధి హామీ వేతనాలకు 40% ఖర్చు రాష్ట్రాలు పెట్టుకోవాలని బిజెపి పార్టీ కొత్త చట్టం తీసుకొచ్చిందని ఇది ఎక్కడి న్యాయం అని కాంగ్రెస్ పార్టీ ప్రశ్నిస్తున్నదని అన్నారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ స్వార్థ రాజకీయాలు అవలంబిస్తున్నారని ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమే పేదవాడి పక్షాన ఉపాధి హామీ పథకాన్ని



నిలబెట్టాలని కొట్లాడుతున్నదన్నారు.

తెలుగుదేశం పార్టీకి గాని అటు జనసేన పార్టీకి కానీ లేదా జగన్మోహన్ రెడ్డికి వైసిపి పార్టీ గాని కనీసం చీమకుట్టినట్టు కూడా లేదన్నారు.

ఈ నాయకులు అందరూ బిజెపికి తొత్తులుగా మారిపోయారని అమరావతి రాజధాని కట్టాన్నది కేంద్రం మనక చేసిన వాగ్దానం అని నేటికీ రాజధాని లేని రాష్ట్రంగా చూడాల్సిన పరిస్థితి ఎదురవుతున్నదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని గురించి నాయకులు ఎవరూ పట్టించుకోలేదని బిజెపికి సాగిల పడడమే ప్రధాన కారణం అన్నారు.

అమరావతికి కేంద్రం నిధులు విడుదల చేయకపోవడంతో చంద్రబాబు నాయుడు అప్పులు తీసుకొస్తున్నారని లక్షల కోట్ల అప్పులు చేస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిడ్డల భావితరాల మీద అప్పులు మోయలేని భారంగా మారుతాయి అన్నారు. కనీసం పోలవరం ప్రాజెక్టు కూడా పూర్తి చేసుకోలేకపోయారని ఈరోజుటికీ కూడా బిజెపి పార్టీ పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించి డబ్బులు ఇస్తుంటే ఒక్కడైనా ఒక్క ఎంపీ తెలుగుదేశం జనసేన ఎంపీ అయినా వైసీపీ ఎంపీ అయినా ఒక్కడైనా నిలబడి పోలవరం ప్రాజెక్టును ఎందుకు ఖూనీ చేస్తున్నారని ప్రశ్నించకపోవడంతో అదొక లెఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిపోతున్నదని అన్నారు.

పార్లమెంటులో ఒక్కరు కూడా ధైర్యం చేసి మాట్లాడలేదని వీళ్ళందరూ ఎంపీలుగా ఎందుకు ఉన్నట్టు నాయకులుగా ఎందుకు ఉన్నట్టు వీళ్ళ పార్టీలన్నీ మన రాష్ట్రంలో ఎందుకు ఉన్నట్టు కేవలం వాళ్ళ స్వార్థ రాజకీయాల కోసమే ఉన్నాయని వైయస్ షర్మిల దుయ్యపట్టారు.

రాష్ట్రంలో ఉన్న అన్ని సమస్యల మీద కాంగ్రెస్ పార్టీ పోరాటం చేయడానికి సిద్ధంగా ఉందని కానీ మా వెనకాల ప్రజలు కూడా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

చదువుకున్న బిడ్డలకు ఉద్యోగాలు లేక డిగ్రీలు పీజీలు చదివి రోడ్లమీద తిరుగుతున్న నిరుద్యోగ బిడ్డలను ప్రతి ఊర్లో చూస్తూనే ఉన్నామని మనకు కావాల్సింది అప్పుల అప్పుల రాష్ట్రమేనా మనకు కావాల్సింది పేదల కడుపు కొట్టి కేంద్ర ప్రభుత్వమేనా ఒకసారి ఆలోచన చేసుకోవాలని ఆంధ్ర రాష్ట్ర బిడ్డలకు ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మేలు జరగాలంటే

హస్తం గుర్తు మీద మీ అందరూ మీ అమూల్యమైన ఓటు వేస్తే రాజశేఖర్ రెడ్డి గముఖ్యమంత్రి అయ్యారని మీరు ఆదరించండి మళ్ళీ రాజశేఖర్ రెడ్డి తెచ్చిన సువర్ణ పరిపాలన మేము తీసుకొస్తామని తెలియజేస్తూ శిరివెళ్ల ముస్లిం సోదర సోదరీమణులకు వైయస్ షర్మిల రంజాన్ మాస ప్రారంభ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మీనరసింహ సిరివెళ్ల కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ మందుల రామకృష్ణ, నరసింహ, భాష ఇతర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విశాఖ తీరంలో నౌకాదళ బలం



**(మొదటి పేజి తరువాయి)**

ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ముతోపాటు ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొని.. ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించారు. నేవీ సిబ్బంది నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధనా నౌకలు 9 ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నారు. ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్



నిర్వహించాయి. విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ కొనసాగుతోంది. ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నేరుగా వీక్షించారు. నేవీ సిబ్బంది నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఐఎన్ఎస్ సుమేధ నౌకపై రాష్ట్రపతితో పాటు గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం ప్రయాణించారు. రష్యా, ఆస్ట్రేలియా, యూఏఈ.. తదితర దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధన నౌకలు 7 ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నాయి.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం





- యాగశాలలో మహా పూర్ణాహుతి పూజలు
- రుద్రగుండం కోనేరులో ఉత్సవమూర్తులకు త్రిశూల స్నానం
- నంద్యాలకు తరలి వెళ్లిన పెళ్లి పెద్దలు
- మహానందీశ్వర దంపతులకు తెప్పోత్సవం



# మహానందిలో ముగిసిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు











**మహానంది, ఫిబ్రవరి 18,( రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలో ప్రముఖ శైవ క్షేత్రమైన మహానందిలో ఆరు రోజుల పాటు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. బుధవారం మహా పూర్ణాహుతి పూజలతో ఉత్సవాలు ముగిశాయి. ఆలయ ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర్ అవధాని, ముఖ్య అర్చకులు రాజ మాణిక్య శర్మ, పండితులు, రుత్వికులు, అర్చకుల బృందం ఉదయం నుంచి రాత్రి వరకు విశేష పూజలు నిర్వహించారు. స్థానిక యాగశాలలో మహా పూర్ణాహుతి పూజలు శాస్త్రోక్తంగా చేపట్టారు. స్థానిక రుద్రగుండం కోనేరులో శ్రీ కామేశ్వరీ దేవి సహిత శ్రీ మహానందీశ్వర స్వామి దంపతులతో పాటు పెళ్లి పెద్దలైన శ్రీ పార్వతీ సమేత బ్రహ్మానందీశ్వర స్వామి వార్లకు త్రిశూల స్నానం పూజలు ఘనంగా జరిగాయి. శివరాత్రి ఉత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ ధ్వజారోహణం పూజలు చేసిన విషయం తెలిసిందే. ఉత్సవాల ముగింపు నేపథ్యంలో ధ్వజా అవరోహణ పూజలను జరిపారు. ధ్వజస్తంభం పైన ఏర్పాటుచేసిన నంది ధ్వజ పటాన్ని అవరోహణ చేసి ప్రత్యేక పూజలు చేశారు.

**మహానందీశ్వర దంపతులకు తెప్పోత్సవం**


మహానందిలో కొలువైన శ్రీ గంగా, కామేశ్వరీ దేవి సహిత శ్రీ మహానందీశ్వర స్వామి దంపతులకు బుధవారం రాత్రి రుద్రగుండం కోనేరులో తెప్పోత్సవం పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. నంద్యాల పట్టణానికి చెందిన ఏజీఎన్ జువెలర్స్ అధినేతలైన అవ్వారు గౌరీనాథ్, సరస్వతి దంపతులతో పాటు అవ్వారు గౌతమ్, పవిత్ర దంపతులు తెప్పోత్సవం కార్యక్రమానికి దాతలుగా వ్యవహరించారు.

**నంద్యాలకు తరలి వెళ్లిన పెళ్లి పెద్దలు:**
మహానందీశ్వర స్వామి దంపతుల కళ్యాణ మహోత్సవానికి పెళ్లి పెద్దలుగా వచ్చిన శ్రీ పార్వతీ సమేత బ్రహ్మానందీశ్వర స్వామి దంపతులు శివరాత్రి ఉత్సవాలు ముగిసిన అనంతరం తిరిగి నంద్యాలకు పయనమయ్యారు. ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చకులు విశేష పూజలు నిర్వహించిన అనంతరం మేళ తాళాలు, భాజా భజంత్రీల మధ్య నంద్యాలకు సాగనంపారు. గ్రామ గ్రామాన స్వామి అమ్మవార్లకు భక్తులు విశేష పూజలు చేపట్టారు.

## ఏపీఎస్పీ బెటాలియన్ సిబ్బందిని ఆదుకోండి

**ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వినతి**

**10 ఏళ్ల సర్వీసుకు 40 శాతం కోటా**



**శింగనమల సంక్షేమం, ఫిబ్రవరి 18,(రిపబ్లిక్ న్యూస్)**
ఏపీఎస్పీ బెటాలియన్ సిబ్బంది కి జీ.ఓ.329 అమలు చేసి, ఆదుకోవాలని అసెంబ్లీ సాక్షిగా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వినతి చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ జీ.ఓ.329 అమలులో లేకపోవడం వల్ల ఏపీఎస్పీ సిబ్బందికి 10 ఏళ్ల సర్వీసు తర్వాత ఏఆర్ కానిస్టేబుల్ పదవికి 40 శాతం కోటా ఉన్నప్పటికీ ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అందులో భాగంగాగత వైసీపీ ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోకపోవడం వల్ల 18 నుంచి 12 సంవత్సరాల సర్వీస్ ఉన్నప్పటికీ మార్పిడులు లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి సభ దృష్టికి తీసుకువచ్చారు. సిబ్బంది సంవత్సరాల తరబడి కుటుంబాలకు దూరంగా ఉంటూ కష్టమైన పరిస్థితుల్లో సేవలు అందిస్తున్నారన్నారు. 6,12,18 సంవత్సరాలకు ఇచ్చే ఇంక్రిమెంట్లు కోల్పోవడమే కాకుండా మార్పిడులు తర్వాత ఏఆర్ కానిస్టేబుల్ 7 సంవత్సరాల జూనియర్ గా చూపించడం వలన తగిన ప్రమోషన్లు కూడా పొందలేక కానిస్టేబుల్ గానే ఉండాల్సిన పరిస్థితిని ఏర్పడిందన్నారు.
వారితో పాటు సివిల్ కానిస్టేబుల్ గా చేరిన వాళ్లలో సీఐ వరకు ప్రమోషన్స్ పొందే అవకాశాలు ఉన్నాయి కాబట్టి ఈ జీవో లో ఉన్న అవకాశాలు ఏపీఎస్పీ సిబ్బందికి కల్పించవలసిందిగా సంబంధిత మంత్రిని సభ సాక్షిగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కోరారు.

## పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ

**ముఖ్య అతిథిగా హాజరైన యం.యం.డి.ఇమామ్**




**అనంతపురం (గుత్తి), సంక్షేమం, ఫిబ్రవరి 18,(రిపబ్లిక్ న్యూస్):**
రంజాన్ మాసం సందర్భంగా పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. బుధవారం మదరసా ఏ దారుల్ ఉల్మ్ ఫైజుల్ ఇస్లామ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మౌలానా ముహమ్మద్ అబ్దుల్ హక్ గారి ఆధ్వర్యంలో సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముహమ్మద్ అబ్దుల్ హక్ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా దిశ డీఎస్పీ మహబూబ్ భాష, అనంతపురం కాంగ్రెస్ పార్టీ సిటీ ప్రెసిడెంట్ యం.యం.డి.ఇమామ్ హాజరయ్యారు.

**సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తా**

ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ యం.యం.డి.ఇమామ్ మాట్లాడుతూ .. అనంతపురం జిల్లా గుత్తి నందు ఉన్న మదరసా ద్వారా నిస్సహాయ స్థితిలో ఉన్న అర్హులైన పేద, నిరుపేద 175 ముస్లిం కుటుంబాలకు ఒక్కొక్క కిట్ రూ.2500 లతో రంజాన్ నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం చాలా అభినందనీయమన్నారు. సాటి మానవుల పట్ల జాలి, దయ, ప్రేమ ను చూపించడం మానవ ధర్మం. ఎన్నో సంవత్సరాలుగా మదరసా ద్వారా ఒకవైపు విద్యార్థులకు ఇస్లాం విద్యను బోధిస్తూ, మరొక వైపు సామాజిక కార్యక్రమాల ద్వారా ప్రతి సంవత్సరం రూ. 5 లక్షలతో రంజాన్ మాసంలో నిత్యవసర సరుకులు అందజేయడంహర్షణీయమన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం కుటుంబం 30 రోజులు పాటు ఉపవాస దీక్షలను ఎంతో కఠోర నియమ నిబంధన నిష్టతో పాటించడం జరుగుతుందన్నారు. పవిత్ర ఇస్లాం బోధించిన విషయాలను ఆచరిస్తూ మొహమ్మద్ ప్రవక్త చెప్పినటువంటి బాటలో ఆదర్శంగా జీవితాన్ని గడుపుతూ సమాజంలో ఇహలోక, పరలోక సాఫల్యత కొరకు మంచి సందేశం ఇస్తూ చేస్తున్న సేవా కార్యక్రమాలకు తన వంతు ముస్లిం మైనార్టీ డెవలప్మెంట్ అసోసియేషన్ ద్వారా సహకారం ఎల్లపుడు ఉంటుందని యం.యం.డి.ఇమామ్ తెలిపారు.మానవతా దృక్పథంతో అందిస్తున్న వీరి సేవలు అందరిలోనూ సామాజిక స్పృహను పెంచుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో తనను ఆహ్వానించడం పట్ల మదరసా నిర్వాహకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ప్రపంచ మానవాళి సంతోషంగా సోదర భావంతో ఐక్యంగా జీవించేలా ఆ అల్లాహ్ తో దువా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో దిశ డీఎస్పీ మహబూబ్ భాష, మౌలానా ముహమ్మద్ అబ్దుల్ హక్ , ఏ.ఈ.మధు సూధన్ రావు, హాజీ షేక్షా వలి, తదితరులు హాజరయ్యారు.

## బీసీల హక్కుల కోసం ఐక్యం కండి బీసీ గర్జనకు తరలిరండి.



**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 18 రిపబ్లిక్ న్యూస్.**
రాష్ట్రం లోని బి సి కులాల హక్కుల కోసం బి సి లు అందరూ ఐక్యం కావలసిన సమయం ఆసన్నమైనదని పిబ్రవరి 22న జరగబోయే బి సి గర్జనకు బి సి లు అందరూ భారీ సంఖ్యలో ఆసభకు హాజరవ్వాలని బి సి లకు బిసి వై పార్టీ యువ నాయకులు దోనెల ప్రేమ్ యాదవ్ బుధవారం పిలుపు నీచ్చారు, చిట్వేలి మండలం ఏం ఏం గొల్లపల్లిలో బీసీ సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బీసీలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు బీసీలు తమ హక్కులను సాధించుకోవాలని అందుకు అన్ని మతాల వారు కులమతాలకు అతీతంగా బీసీ సింహగర్జనలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు,
బీసి వర్గాలపై జరుగుతున్నా అన్యాయాలకు గళం విప్పేందుకే ఈ మహాసభను నిర్వహించడం జరుగుతుందని అయన తెలిపారు, కుల మత ప్రాంత బేధాలు లేకుండా ఈ నెల 22 న జరగనున్న మహాసభకు భారీ సంఖ్యలో తరలిరావాలని, ఈ సభ ద్వారా బీసీలకు రక్షణ చట్టం అమలు చేయాలని బీసీ కార్పొరేషన్ కు నిధులు సమకూర్చాలని సమగ్ర కులగణన చేపట్టాలని, విద్యా ఉద్యోగ స్థానిక సంస్థలు చట్టసభలలో బీసీలకు 44% రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సింహ గర్జన సభ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఐక్యమత్యంతో ఉండాలని ఆయన అన్నారు

# ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ ఉపమాసపు ప్రారంభ శుభాకాంక్షలు..

### - పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్ రెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి





**ఏపీ బ్యూరో, ఫిబ్రవరి 18 - (రిపబ్లిక్ న్యూస్) -**
మదనపల్లి :- ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ ఉపమాసపు ప్రారంభ శుభాకాంక్షలంటూ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్ రెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి పేర్కొన్నారు. రంజాన్ మాసం శుభాల వసంతమని, రంజాన్ ఒక మహత్తర మాసమని ఈ పేరు వినగానే మనస్సు భక్తితో ఆనందంతో పులకరిస్తుందన్నారు. ఈ మాసంలోనే పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించిందని, రోజా (ఉపవాస వ్రతం) ఆరాధనను దైవం ఈ మాసంలోనే నిర్ణయించినందున ఈ మాసానికి పవిత్రత గొప్పదనం వచ్చాయన్నారు. నెల రోజుల పాటు ముస్లిం మైనార్టీ సోదరులు భక్తి శ్రద్ధలతో కఠోర ఉపవాస దీక్షలు చేయడం మహా పుణ్య కార్యమన్నారు. ఈ మాసం వాతావరణమంతా పుణ్యకారం, దైవభీతి అనే సుగుణాలతో నిండాలని ఈ పవిత్ర రంజాన్ మాసం మానవాళికి శాంతి సందేశం అందించాలని అందరి ఇంట సుఖ శాంతులు నిండాలని రంజాన్ శోభతో అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా విరజిల్లాలని పెద్దిరెడ్డి సోదరులు రాజంపేట ఎంపీ ఆకాంక్షించారు. ఉపవాస దీక్షలకు, ప్రత్యేక ప్రార్థనలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి సోదరులు మాజీ మంత్రి పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి ముస్లిం సోదరులకు రంజాన్ మాస ప్రారంభపు శుభాకాంక్షలు తెలిపారు..

# కర్నూల్ మెడికల్ కాలేజ్ విద్యార్థి కార్తీక్‌కు జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి

### మద్రాస్ మెడికల్ కాలేజ్లో జరిగిన జెనెసిస్2026 సదస్సులో అరుదైన గైనిక్ కేస్ ప్రజెంటేషన్‌కు తొలి స్థానం

### గైనకాలజీ విభాగాన్ని అభినందించిన ప్రిన్సిపాల్ డా. కే. చిట్టి నరసమ్మ

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 18)**
ఆల్ ఇండియా స్థాయి మెడికల్ సదస్సు జెనెసిస్ 2026లో కర్నూల్ మెడికల్ కాలేజ్ ఎంబిబిఎస్ ఫైనల్ ఇయర్ విద్యార్థి ఏ. కార్తీక్ జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచాడు.
తమిళనాడు రాష్ట్రంలోని మద్రాస్ మెడికల్ కాలేజ్‌లో ఈ నెల ఫిబ్రవరి 13, 14 తేదీల్లో జరిగిన ఈ సదస్సులో దేశవ్యాప్తంగా 225 మెడికల్ కాలేజీలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిష్టాత్మక సంస్థలైన (ఎయిమ్స్ )మరియు (జిప్మర్) లకు చెందిన విద్యార్థులు కూడా హాజరయ్యారు.
ఈ సదస్సులో కార్తీక్ గైనకాలజీ విభాగానికి చెందిన అత్యంత క్లిష్టమైన మరియు అరుదైన కేసు “హెటిరోటోపిక్ ప్రెగ్నెన్సీ యూనికార్నియేట్ యుటిరస్ విత్ నాన్ కమ్యూనికేటింగ్ రుడిమెంటరీ హార్న్” పై కేస్ ప్రజెంటేషన్ ఇచ్చి న్యాయనిర్ణేతలను ఆకట్టుకున్నాడు.
కేసు వివరాల ప్రకారం, కడుపు నొప్పితో కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు వచ్చిన ఓ గర్భిణి మహిళను స్కానింగ్ చేయగా ఆమెకు పన్నెండు వారాల గర్భం ఉన్నట్లు గుర్తించారు. పది లక్షల మందిలో ఒకరికి మాత్రమే వచ్చే ఈ అరుదైన సమస్యను కేఎంసీ గైనిక్ వైద్యులు సమయానికి గుర్తించి శస్త్రచికిత్స ద్వారా రుడిమెంటరీ హార్న్‌ను తొలగించారు. అనంతరం పూర్తి పర్యవేక్షణలో గర్భధారణను తొమ్మిది నెలల వరకు కొనసాగించి, సురక్షిత ప్రసవం జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఫలితంగా ఆ మహిళ మూడు కిలోల బరువున్న ఆరోగ్యకరమైన మగ శిశువుకు జన్మనిచ్చింది.



ఈ క్లిష్టమైన కేసును జాతీయ వేదికపై సమగ్రంగా ప్రజెంట్ చేసిన కార్తీక్‌కు తొలి బహుమతి లభించడం విశేషం. పది సంవత్సరాల తర్వాత ఆల్ ఇండియా స్థాయిలో ఆంధ్రప్రదేశ్‌కు, ముఖ్యంగా కర్నూల్ మెడికల్ కాలేజ్‌కు ఈ గౌరవం దక్కడం గర్వకారణమైంది.
ఈ సందర్భంగా అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ మరియు కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కే. చిట్టి నరసమ్మ గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ సావిత్రి, అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ సుధారాణి, డాక్టర్ కుముదల మార్గదర్శకత్వాన్ని అభినందిస్తూ, విద్యార్థి కార్తీక్‌ను ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.
కేఎంసీ విద్యార్థి జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుకోవడం కళాశాలకు మరింత కీర్తిని తీసుకువచ్చిందని ఆమె పేర్కొన్నారు.

## ఓర్వకల్లు మండలం నందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గృహ నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేయాలి



**ఓర్వకల్లు ప్రతినిధి, ఫిబ్రవరి 18, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు మండలం నందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేయబడుతున్న గృహ నిర్మాణ శాఖ లబ్ధిదారులందరితో ఉగాది లోపు ఇల్లు కట్టించి,గృహప్రవేశము చేయించాలన్న ఆదేశాల మేరకు బుధవారం రోజున జి నాసర్ రెడ్డి మండల ప్రత్యేక అధికారి మరియు ముఖ్య కార్యనిర్వహణాధికారి జిల్లా ప్రజా పరిషత్ వారు ఇంజనీరింగ్ సహాయకులు మరియు గృహ నిర్మాణ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది, అందులో భాగంగా ఆయా సచివాలయాల యందు పెండింగ్లో ఉన్న గృహ నిర్మాణాల ను వేగవంతము చేయుటకు లబ్ధిదారులతో సమన్వయం చేసుకొని త్వరగా పూర్తి చేసుకొనుటకు వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించడం జరిగినది. సచివాలయానికి కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయుటకు ప్రతి యొక్క సిబ్బంది పని చేయవలెనని ఇందులో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించిన సంభంధిత వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకునేదమని హెచ్చరించియున్నారు



## ఆస్పరిలో విద్యార్థులకు మహిళా భద్రత, సైబర్ నేరాలపై అవగాహన

### అప్రమత్తతే రక్షణ- డీఎస్పీ వెంకట రామయ్య సూచనలు



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 18)**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పత్తికొండ సబ్ డివిజన్ పరిధిలోని ఆస్పరి మండలంలోని జెడ్పీహెచ్ పాఠశాలలో విద్యార్థులకు మహిళలపై జరిగే నేరాలు, ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పత్తికొండ డీఎస్పీ వెంకట రామయ్య పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ సోషల్ మీడియా, ఫేక్ లింకులు, ఓటీపీ మోసాలు వంటి సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. అనుమానాస్పద కాల్స్ లేదా మెసేజ్‌లు వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించాల్సిన డయల్ 112, డయల్ 100, 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ సేవలు, పోలీసు సేవల గురించి వివరించారు. అలాగే (ఐవిఆర్ఎస్) కాల్స్‌కు ఎలా స్పందించాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకుని బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని, సమాజంలో నేరాల నివారణలో పోలీసులకు సహకరించాలని డీఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆస్పరి సీఐ గంగాధర్, పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, ఆస్పరి గ్రామ (జిఎంఎస్కె )లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఐ వి ఆర్ కాల్స్, మహిళలపై నేరాలు, డ్రగ్స్ దుర్వినియోగం పై అవగాహన కార్యక్రమం





**చిప్పగిరి, ఫిబ్రవరి, 18,( రిపబ్లిక్ న్యూస్)**
చిప్పగిరి నందు ఐవిఆర్ కాల్స్ ,మహిళలపై నేరాలు, డ్రగ్స్ పై దుర్వినియోగం, అవగాహన కార్యక్రమం చిప్పగిరి ఎస్సై సివి నరసింహులు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు, ఎస్సై సివి నరసింహులు మాట్లాడుతూ ఐ వి ఆర్ కాల్స్ నకలీదా లేదా నిజమా అని ఎలా గుర్తించాలి అని కాలర్ ఓటిపి అడిగినప్పుడు నకిలీదని అర్థం చేసుకోవాలని, ఎందుకంటే బ్యాంక్ ఉద్యోగులు ఫోన్ ద్వారా మిమ్మల్ని అడిగరని, సైబర్ మోసాల నుంచి జాగ్రత్త పడాలని తెలియని లింకులు క్లిక్ చేయవద్దని సూచించారు, మహిళలు గృహహింస, లైంగిక వేధింపులు, సైబర్ నెరగాల వలన ఏవైనా సమస్యలు ఉంటే పోలీసులు సంప్రదించాలని కోరారు, యువకులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించాలని కోరారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శుభాల వసంతం రంజాన్..

### రంజాన్ మాసపు ప్రారంభపు శుభాకాంక్షలు తెలిపిన - గడికోట శ్రీకాంత్ రెడ్డి



**అన్నమయ్య జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 18 - (రిపబ్లిక్ న్యూస్) -**
మదనపల్లి :- ముస్లిం సోదరులకు రంజాన్ మాసం శుభాల వసంతమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ ఉపవాస దీక్ష శుభాకాంక్షలంటూ తెలియజేశారు. రంజాన్ ఒక మహత్తర మాసమని ఈ పేరు వినగానే ప్రతి ఒక్క ప్రతి ఒక్క ముస్లిం మనస్సు భక్తితో ఆనందంతో పులకరిస్తుందన్నారు. ఈ మాసంలోనే పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించిందని, రోజా (ఉపవాస వ్రతం) ఆరాధనను దైవమని ఈ మాసంలోనే నిర్ణయించినందున ఈ మాసానికి పవిత్రత, గొప్పదనం వచ్చాయన్నారు. నెల రోజుల పాటు ముస్లింలు భక్తి శ్రద్ధలతో కఠోర ఉపవాసాలు చేయడం మహా పుణ్య కార్యమన్నారు. ఈ మాసం వాతావరణమంతా పుణ్యకార్యం, దైవభీతి అనే సుగుణాలతో నిండాలని ఈ పవిత్ర రంజాన్ మాసం మానవాళికి శాంతి సందేశం అందించాలని ప్రతి ఒక్క ముస్లిం ఇంట సుఖ శాంతులు నిండాలని, రంజాన్ శోభతో అన్నమయ్య జిల్లా మొత్తం విరజిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఉపవాస దీక్షలుకు, ప్రత్యేక ప్రార్థనలుకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్, మున్సిపాలిటీ శాఖాధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన కోరారు..

# పంచాయతీల ఆస్తుల సంరక్షణను బాధ్యతాయుతంగా చేపట్టాలి



**చౌడేపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 18 రిపబ్లిక్ న్యూస్**
పంచాయతీలకు సంబంధించిన ఆస్తుల సంరక్షణను బాధ్యతాయుతంగా చేపట్టాలని ఎంపీడీవో లీలా మాధవి అన్నారు.బుధవారం స్థానిక కార్యాలయంలో పంచాయితీ భూముల సంరక్షణ పై మండలంలోని విఆర్వోలు,పంచాయతీ కార్యదర్శులు,సర్వేయర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లీల మాధవి ప్రసంగిస్తూ పంచాయతీ గ్రామాల్లో ప్రభుత్వ గ్రామ కంఠం వంటి భూములను గుర్తించి పార్టీ సంరక్షణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా లే- అవుట్లు వేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పంచాయతీలకు సంబంధించిన రహదారులు, కాలువలు వంటివి ఎవరైనా ఆక్రమిస్తే వాటిని తొలగించేందుకు ముందుకు రావాలన్నారు. రెవెన్యూ పంచాయతీ సమన్వయంతో భూముల సంరక్షణ సమగ్రంగా చేపట్టాలని పిలుపునిచ్చారు.అనంతరం పంచాయతీలకు సంబంధించిన కమిటీలు మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మహేష్,రెవెన్యూ, పంచాయతీ అధికారులు, పాల్గొన్నారు.

## గుమ్మడికాయల దొంగ ఎవరంటే తామేనని తడుముకున్నట్లుగా ఉందని భూమన కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యలు..




**ఏపీ బ్యూరో, ఫిబ్రవరి 18 - (రిపబ్లిక్ న్యూస్) -**
మదనపల్లి :- టీటీడీని ఎవరు ప్రశ్నించలేదు. టీడీపీని మాత్రమే ప్రశ్నిస్తున్నామని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బుధవారం తిరుపతి లోని వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో ఇందాపూర్ డైయిరీ వ్యవహారంపై ఆయన మీడియాతో మాట్లాడారు. నెయ్యి సరఫరాకి నందిని డెయిరీకి సింగిల్ టెండర్‌కే ఇచ్చారు. ఇందాపూర్ డెయిరీకి ా3 టెండర్‌కే ఇచ్చారు. మదర్ డెయిరీ,ఇందాపూర్ డెయిరీ 130కోట్లకు టెండర్ దక్కించుకుంది. నిబంధనలు కఠిన తరం చేశామని టీటీడీ చెబుతోంది. 1500కిలోమీటర్ల నిబంధన 800కి కుదించారు. మేము పెట్టిన నిబంధనలనే ఎక్స్‌పర్ట్ కమిటీ కూడా కొనసాగించిందని అయితే నిబంధనలు తుంగలో తొక్కి 900 కిలోమీటర్ల దూరంలో ఉన్నా ఇందాపూర్ డెయిరీకి టెండర్ ఎందుకిచ్చారని భూమన కరుణాకర్ రెడ్డి ప్రశ్నించారు. గుమ్మడికాయల దొంగ ఎవరంటే తామేనని తడుముకున్నట్లుగా ఉందని భూమన కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# ఏడుపాయల జాతర

# దళారులకు అడ్డా

## జాతరకు వచ్చిన భక్తుల రక్తం పిండి పీడిస్తున్న కొంతమంది వ్యాపారవేత్తలు






**మెదక్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18( రిపబ్లిక్ న్యూస్)**

మెదక్ జిల్లా పాపన్నపేట మండల్ నాగ్సన్ పల్లి గ్రామంలో ఉన్నటువంటి ఏడుపాయల వనదుర్గా మాత దేవస్థానం కు నిరంతరం భక్తులు అమ్మవారి దర్శనం కోసం వెళ్తూ వస్తూ ఉంటారు మొక్కులు తీర్చుకొని అమ్మవారి దగ్గర కోరికలు కోరుకొని పూజలు నిర్వహిస్తా ఉంటారు గత మూడు రోజుల నుంచి మహాశివరాత్రి నీ పురస్కరించుకొని మూడు రోజులపాటు జరిగినటువంటి జాతర లక్షలాదిమంది ప్రజలు అమ్మవారి దర్శనానికి విచ్చేయడం జరిగింది ఈ సందర్భంగా కొంతమంది మాట్లాడుతూ ఈ గుడికి ఆలయ కమిటీ ఆలయ ఈవో ఉన్నాడా లేడా అనే సందర్భం వెల్లువెత్తుతుంది ఎందుకంటే జాతరలో కొంతమంది దళారుల చేతిలో పందిగా మారిపోయిన ఏడుపాయల స్థల ఆవరణ ఎవరికి జాగాల పట్టాలు ఉన్నాయో ఎంతమందికి ఉన్నాయో పూర్తి వివరాలు తెలియని పరిస్థితి ఎవరికి తోచిన రీతిలో ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ టెంట్లు వేసుకుంటూ టెంటు వేసిన జాగాలో 3000 నుంచి 6000 రూపాయలు వసూలు చేస్తా ఉన్నారు అంటే దీని వెనకాల ఆలయ కమిటీ అస్త్రం ఉన్నట్టు అర్థమవుతుంది అమ్మవారి మొక్కులు మక్కి ఆమె యొక్క దీవెనలు తీసుకొని వచ్చిన భక్తుల దగ్గర రక్తం పిండి డబ్బులు వసూలు చేస్తున్న దౌర్జన్యమైన పరిస్థితి ఏడుపాయల్లో దాపురించింది దీని వెనకాల ఎవరున్నారు ఉంటే ఎందుకు అరికట్టలేకపోతున్నారు జాతరలో అడుగుపెట్టిన నుంచి ఇంటికి వచ్చేంతవరకు డబ్బులు వాసులే జాతర రావాలన్న భయపడాల్సిన పరిస్థితి నెలకొన్నది ఈ సమస్యలకు పరిష్కారం ఎప్పుడు దొరుకుతది దుకాణా దారులు వాళ్లు పెట్టుకునే షాపులకు కట్టే పైసలు వాళ్ళ అమ్మిన వస్తువులకు కూడా రాని డబ్బులు తిరిగి జేబులో నుంచి డబ్బులు కట్టి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్నది వెంటనే స్థానిక ఎమ్మెల్యే గారు దృష్టి సారించి ఏడుపాయల్లో పట్టాలు ఉన్నవారికి మాత్రమే దుకాణ సదుపాయాలు కల్పిస్తూ గుడికి సంబంధించిన స్థలం ఎంతుందో అంతా వచ్చినటువంటి భక్తులు ఎవరైనా దుకార్లు గాని వాళ్లు ఉండడానికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకునేలా ముఖ్యంగా జాతరలో అన్ని ఏర్పాట్లు బ్రహ్మాండంగా ఏర్పాటు చేసినప్పటికీ బాత్రూం టాయిలెట్స్ ఇబ్బందులతో తీవ్ర అవస్థలు పడ్డారు భక్తులు ఈ సమస్య మళ్లీ వచ్చే జాతర వరకు పూర్తి చేయాలని భక్తుల యొక్క విన్నపం

# ర్యాంకులు సాధించండి బహుమతులు ఇస్తాం.

## - గౌరీ శంకర్






**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 18 రిపబ్లిక్ న్యూస్.**

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తునమని విద్యార్థులు బాగా చదువుకొని విద్య లో రానించాలని, ర్యాంకులు సాధించండి ఉత్తమ బహుమతులు అందిస్తామని కస్తూర్బా స్కూల్స్ మరియు కాలేజీల సమగ్ర శిక్ష తిరుపతి అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గౌరీ శంకర్ బుధవారం సీనియర్ విద్యార్థుల వీడ్కోలు సభలో విద్యార్థుల నిర్దేశించి ప్రసంగించడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల నిర్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు నైపుణ్యం కలిగిన అధ్యాపకులచే విద్యను అందిస్తున్నామని విద్యార్థులు విద్య పట్ల శ్రద్ధ భక్తులు కలిగి బాగా చదువుకొని విద్యలో ఉన్నత ప్రమాణలు సాధించాలన్నారు,విద్యార్థులకు విద్యపట్ల పలు సూచనలు చేస్తూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యలో ఉన్నత ప్రమాణం అందుకోవాలని అన్నారు

జి సి డి వో పుష్పలత సి ఎం ఓ తో కలిసి కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించి తనిఖీలు నిర్వహించడం జరిగినది, అనంతరం విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు సీనియర్ విద్యార్థుల వీడుకోల సభలో పాల్గొని వారికి పలు సూచనలు చేయడం జరిగినది కాలేజీలో పనిచేస్తున్న టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందితో మాట్లాడి విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలని వారికి స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో మండల ఒకటవ విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్ మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

# అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్.



**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 18,(రిపబ్లిక్ న్యూస్):**

ఇంజనీరింగ్ శాఖల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి ఆయా పనులను మార్చి 31 లోగా వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధఅనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఆర్.అండ్.బి, పంచాయతీ రాజ్, ఆర్.డబ్ల్యు.ఎస్, సమగ్ర శిక్ష, మైనర్ ఇరిగేషన్, ఇతర ఇంజనీరింగ్ శాఖ అధికారులతో ఇంజనీరింగ్ సెక్టార్ పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

**కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లక్ష్యం**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపడుతున్న రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణం, విలేజ్ హెల్త్ క్లినిక్ ల భవనాల నిర్మాణం లక్ష్యం మేరకు మార్చినాటికి పూర్తి చేయాలని, విలేజ్ హెల్త్ క్లినిక్ లలో నెలకొన్న స్థలం సమస్యలనుపరిష్కరించాలని ఆదేశించారు. ఎన్హెచ్ఎం స్కీం పనులు చేయకపోతే మార్చినాటికి నిధులు వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందని, ఎన్హెచ్ఎం పనులు జరిగేలా చూడాలన్నారు. ఎంపీ ల్యాడ్స్ నిధుల కింద మంజూరు చేసిన పనులను చేపట్టాలని, పనులు పెండింగ్ ఉండడానికి వీలు లేదన్నారు. ఇప్పటికే మంజురై గ్రౌండ్ చేసిన పనులను నెలలోపు పూర్తి చేయాలన్నారు. ఆర్.అండ్.బి పరిధిలో మొదలుకాని రోడ్డు పనులను మొదలుపెట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా బిల్లుల చెల్లింపులు, పెండింగ్ అంశాలను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లను లక్ష్యం మేరకు చేపట్టాలని, ఇందులో 342 పూర్తయ్యే స్థాయిలో ఉండగా, మొదలుకాని 42 పనులు మొదలుపెట్టాలని, పెండింగ్లో ఉన్న 50 శాతం పనులు పూర్తిగా అన్ని పనులు గ్రౌండ్ చేయాలని, మార్చినాటికి లక్ష్యం చేరుకోవాలన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వారి సచివాలయం పరిధిలో జరుగుతున్న ఇంజనీరింగ్ పనులను మానిటర్ చేయాలన్నారు. ఆయా శాఖల పరిధిలో చేపడుతున్న అన్ని రకాల ఇంజనీరింగ్ పనులు వేగవంతంగా చేపట్టి సకాలంలో పూర్తి చేయలని ఆదేశించారు. అలాగే పీఎం శ్రీ, పి.ఎం అజయ్, 15 మరియు 18 ఆర్థిక సంఘం, ఎంపీ లాడ్స్, సాస్కి, జలజీవన్ మిషన్ తదితర పథకాలకు సంబంధించిన పనులు పూర్తి చేయాలని అలాగే వివిధ దశల్లో ఉన్న పెండింగ్ పనులను కూడా మార్చి మాసం ఆఖరిలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



ఈ సమావేశంలో ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, సిపిఓ అశోక్, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, పీఆర్ ఎస్ఈసుబ్బారాయుడు, ఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్ రావు, ఆర్.అండ్.బి, ఈఈ ఏపీ ఎం ఎస్ ఐ సి రామ్మోహన్, ఈ ఈ ప్రభాకర్ రెడ్డి ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ వర్కర్లకు దుస్తుల పంపిణీ చేసిన వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు)



**ఆందోల్ ఫిబ్రవరి ఫిబ్రవరి 18( రిపబ్లిక్ న్యూస్)**

అందోల్ జోగిపేట పురపాలక సంఘం నూతన పాలకవర్గం కార్యాలయంలో పూజా కార్యక్రమం నిర్వహించి తొలి సమావేశం మున్సిపల్ చైర్మన్ ఎస్ కిష్టారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు)
మున్సిపల్ కమిషనర్ ఏ రవీందర్ కౌన్సిలర్ సభ్యులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాబోయే పండుగను దృశ్యం ఉంచుకొని పట్టణంలో శానిటేషన్ పనులు చేపట్టుటకు మరియు వివిధ దీపాలను ఏర్పాటు చేయుట కొరకు చర్చించారు. శానిటేషన్ సిబ్బందికి దుస్తులు, సబ్బులు మొదలగు వస్తువులు జెల్ల గురిచరణ్ కీ పంపిణీ చేసిన వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు )చేయడం జరిగింది.

# అల్మాయిపేట్ లో కెసిఆర్ జన్మదిన వేడుకలు




**ఆందోల్ ఫిబ్రవరి ఫిబ్రవరి 18( రిపబ్లిక్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో మలిదశ ఉద్యమంలో తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత గొప్ప నాయకుడు కెసిఆర్ గారు 10 సంవత్సరాల్లో రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రతి ఇంటింటికీ చేరవేస్తూ ప్రజల గుండెల్లో నిలిచి ఇప్పటికీ ఏ గ్రామానికి వెళ్ళినా ఏ పల్లెకు వెళ్లిన ఏ పట్టణానికి వెళ్లిన సారే రావాలి సారే కావాలి అని ఒక నినాదం ప్రజల నోట భాగ వినబడుతా ఉంది ఈ సందర్భంగా ఆమె ఏర్పాటు గ్రామంలో ఉన్న బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కచ్చితంగా మళ్లీ కెసిఆర్ పరిపాలన వస్తుంది ప్రజలు సురక్షితంగా ఉంటారు ఆయన ఇచ్చినటువంటి సంక్షేమ పథకాలు అన్ని మళ్లీ అమలు చేస్తాడు చేసి చూపిస్తాడు అని ఇప్పుడు ప్రభుత్వం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను హరిగోశ పెడుతున్నారు అది ప్రజలు గమనిస్తున్నారు మా సార్ ఉన్నప్పుడు మాకు అన్ని విధాల సహకారాలు అందినాయి ఇప్పుడు ఎలాంటి సహకారం మాకు అందడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు సారే రావాలి కారే రావాలి ప్రతి గ్రామ గ్రామాన వినపడుతున్న నినాదం ఇదే ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఆందోల్ జోగిపేట్ మున్సిపల్ వైస్ చైర్మన్ హాలో చిట్టి బాబు సత్యనారాయణ కలిసి సన్మానించిన ఆందోల్ యువ నాయకులు



**ఆందోల్ ప్రతినిధి ఫిబ్రవరి 18( రిపబ్లిక్ న్యూస్**

ఆందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ అభ్యర్థిగా చిట్టిబాబు సత్యనారాయణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులతో మున్సిపల్ వైస్ చైర్మన్గా బాధ్యతలు చేపట్టి యువతకు భరోసనిస్తూ ఎవరు అధైర్య పడొద్దు మీకు నేనున్నాను అర్ధరాత్రి ఫోన్ చేస్తే మీకు అందుబాటులో ఉంటానని చెప్పడమే కాదు చేతల్లో కూడా చేసి చూపిద్దాం అని యువకులకు ధైర్యాన్ని ఇస్తూ పట్టణ అభివృద్ధి మన లక్ష్యం అని దానికి మీరందరూ తోడు నీడై ఉండి ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి ఇంటికి చేరే విధంగా అందరు సహకరించాలని వర్క్ విజ్ఞప్తి చేశారు

ఈ సందర్భంగా కౌన్సిలర్ చిట్టిబాబు సత్యనారాయణకు జెల్ల భాగయ్య తుడుం అశోక్ రవి వాళ్ల అనుచరులతో చిట్టి బాబుకు సన్మానం చేయడం జరిగింది

# ప్రజలు ఇచ్చిన తీర్పును స్వీకరిస్తా

## వాళ్ల ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేస్తా

## బి ఆర్ఎస్ 8వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి రాచకొండ నాగరత్నం గౌడ్ భవాని





**ఆందోల్ పతినిధి ఫిబ్రవరి 18 రిపబ్లిక్ న్యూస్**

ఆందోల్ జోగిపేట్ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు మెచ్చిన నాయకుడు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే నాయకుడు అన్నా అంటే పిలవగానే పలికే మంచి మనసున్న నాయకుడు ఎనిమిదో వాడు బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన నాగరత్నం గౌడ్ భవాని గారికి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేసిన వార్డు ప్రజలు ప్రజలు నమ్మకున్న వ్యక్తికి బాగు ఓగులు చూసే వ్యక్తికి కట్టం కట్టారు ఇదే కాకుండా ఎప్పటికైనా నాగరత్నం గౌడ్కు ప్రతిపక్షం నుంచి పోటీ ఉండదు ఆయన చేసే పని విధానం కల్పించడం అన్ని విధాలుగా సమస్యను పరిష్కరించడంలో ముందుండి నిలబడి సమస్యను పరిష్కరించేంతవరకు వదిలిపెట్టని నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు కాబట్టి మూడోసారి కూడా విజయం సాధించాడు కాబట్టి వాడు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ మా వాడుకు అన్ని విధాలుగా అండదండలందిస్తూ ముందుకు సాగుతున్న మా నాగరత్నం గౌడ్ గారికి ప్రత్యేకంగా రుణపడి ఉంటామని వార్డు ప్రజలు అన్నారు

# బిల్ గేట్స్ పై వైసిపి విమర్శలు సిగ్గుచేటు

## పారిశ్రామికవేత్తలపై విమర్శలు వైసిపి దిదిజారుడుతనానికి నిదర్శనం - విజయలక్ష్మి

**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి, 18,(రిపబ్లిక్ న్యూస్):**



ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జగనేశ్వర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు టౌన్ కమిటీ సూచనల మేరకు పట్టణ కోశాధికారి విజయలక్ష్మి గారు మాట్లాడుతూ బిల్ గేట్స్ పై విమర్శలు చేసిన వైసిపి పై తీవ్రంగా మండిపడ్డారు. ప్రపంచ ధనికుడు మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ రాష్ట్రాన్ని సందర్శించడం ప్రపంచ పారిశ్రామికవేత్తలందరూ ఆయన కదలికలను గమనించి రాబోయేటువంటి రోజుల్లో విదేశీ పెట్టుబడులు భారీగా రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉందని ముందు చూపుతో చంద్రబాబు గారు ఆయన్ని ఆహ్వానించటం జీర్ణించుకోలేక వైసీపీ నాయకులు విమర్శలు చేయటం తగదని విజయలక్ష్మి గారు హెచ్చరించారు. ఎం ఓ యు లు కూడా తెలియని వారు టీ ఖర్చులు సమోసా ఖర్చులు ప్రజలకు తెలపాలని ప్రెస్మీట్లు పెట్టడం వైసిపి దిగుజారుడుతనానికి నిదర్శనం అని రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారని విజయలక్ష్మి గారు ఎద్దేవా చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సంక్షేమం కోసం పరిశ్రమలు పెట్టుబడుల కోసం ఏడు పదుల వయసులో కూడా అహర్నిశలు చంద్రబాబు గారు కృషి చేస్తుంటే లోకేష్ బాబు గారు విదేశీ పర్యటనల ద్వారా తెచ్చిన పరిశ్రమలను అడ్డుకొని కోర్టుల ద్వారా పిటిషన్లు వేయించి పారిశ్రామికవేత్తలను భయభ్రాంతులకు గురి చేస్తూ వైసిపి నాయకులు పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని విజయలక్ష్మి గారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద ప్రాజెక్టులను విశాఖపట్నం ప్రాంతంలో తీసుకొనివచ్చి ఇరవై లక్షల ఉద్యోగాల కల్పనతో ప్రభుత్వం ముందుకు పోతుంటే వైసిపి నాయకులు అలజడులు సృష్టించి నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని విజయలక్ష్మి గారు తీవ్రంగా మండిపడ్డారు. వైసిపి వారి పార్టీ నాయకులకు పార్టీ భవిష్యత్తు అర్థం అయ్యిందని ఇక భవిష్యత్తులో కనుమరుగవుతుందని తెలిసే ఇలాంటి విమర్శలు చేస్తున్నారని విజయలక్ష్మి గారు తెలిపారు. పారిశ్రామిక రంగం అంటే అప్పడాలు పచ్చళ్ళు రొయ్యలు పీతలు కాదని ఎద్దేవా చేశారు. ఐటి రంగంలో నాటి సైబరాబాద్ అభివృద్ధి ప్రదాత నేటి అమరావతిని కృషివలుడు చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని చూసి వైసిపి నాయకులు ఆనందించి అభినందించాలని విజయలక్ష్మి గ కొనియాడారు.

# విభజనతో 80వేల కోట్లు రావాల్సి ఉంది

## వీటి కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచాలి

## కూటమి నేతలకు ఉండవల్లి సూచన

రాజమండ్రి, **ఫిబ్రవరి 18, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి రావాల్సిన రూ.80 వేల కోట్ల కోసం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని ఉండవల్లి అరుణ్ కుమార్ సూచించారు. రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్లు గడిచినా కూడా విభజన హామీలు ఇంకా అమలు కాలేదని పేర్కొన్నారు.రాజమండ్రిలో బుధవారం మీడియాతో ఉండవల్లి మాట్లాడారు. విభజన వల్ల ఏపీకి జరిగిన అన్యాయంపై పోరాడటానికి సుప్రీంకోర్టులో ఓ అడ్వొకేట్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఉండవల్లి అరుణ్ కుమార్ కోరారు. తిరుపతి లడ్డూ అంశాన్ని రాజకీయం చేయటం మంచిది కాదన్నారు. లడ్డూ కల్తీ చేసిన వారిపై సిట్ నివేదిక ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఉన్న హెరిటేజ్, భారతి సిమెంట్స్ ప్రధాన కార్యాలయాలను అమరావతికి తీసుకురావాలని సూచించారు. వైసీపీ తరహాలోనే కూటమి ప్రభుత్వం కూడా కక్ష సాధింపు చర్యలకు వెళ్లకూడదని హితవు పలికారు. చంద్రబాబును జైల్లో పెట్టడం వల్ల జగన్‌కు నష్టమే జరిగిందని.. వైసీపీ నేతలను జైల్లో పెడితే చంద్రబాబుకు కూడా నష్టమే జరుగుతుందని చెప్పుకొచ్చారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ముస్లింలను ఇబ్బందులకు గురి చేయటాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారని ఉండవల్లి అరుణ్ కుమార్ పేర్కొన్నారు. మంత్రి నారా లోకేశ్‌పై మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ ప్రశంసలు కురిపించారు. కర్నూలు కోవాబన్ వలీకి మంత్రి నారా లోకేశ్ అండగా నిలవడం అభినందనీయమని కొనియాడారు. బీజేపీ అలయన్స్‌లో ఉండి ముస్లింకి లోకేశ్ అండగా నిలవడంపై అభినందించాలని పేర్కొన్నారు.

-------

# మదనపల్లె ఘటనను సీరియస్‌గా తీసుకున్నాం

## హోంమంత్రి అనిత వెల్లడి

అమరావతి, **ఫిబ్రవరి 18, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** అన్నమయ్య జిల్లా మదనపల్లెలో చిన్నారిపై ఘాతుకాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించిందని హోంమంత్రి అనిత తెలిపారు. గంజాయికి అలవాటు పడిన కులవర్ధన్ ఈ ఘటనకు పాల్పడ్డాడన్నారు. తర్వాత మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడని వెల్లడించారు.మదనపల్లెలో చిన్నారిపై హత్యాచారం కేసు నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమికంగా తెలుస్తోందని ఎస్పీ ధీరజ్ చెప్పారు. నిందితుడిని మంగళవారం తీసుకెళ్తుండగా పోలీసుల నుంచి తప్పించుకున్నాడని.. ప్రత్యేక బృందాలతో గాలిస్తుండగా కనసానివారిపల్లె చెరువులో బుధవారం ఉదయం

మృతదేహం లభ్యమైందని చెప్పారు. ఇదిలావుంటే అన్నమయ్య జిల్లా మదనపల్లెలో చిన్నారిపై హత్యాచారం కేసు నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమికంగా తెలుస్తోందని ఎస్పీ ధీరజ్ చెప్పారు. నిందితుడిని మంగళవారం తీసుకెళ్తుండగా పోలీసుల నుంచి తప్పించుకున్నాడన్నారు. మదనపల్లెలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. కులవర్ధన్‌ను రక్షక్ వాహనంలో తరలిస్తుండగా తప్పించుకున్నాడు. ప్రత్యేక బృందాలతో గాలిస్తుండగా కనసానివారిపల్లె చెరువులో బుధవారం ఉదయం మృతదేహం లభ్యమైంది. దీనిపై అతడి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చాం' అని ఎస్పీ ధీరజ్ తెలిపారు.

# టిటిడి కల్తీ నెయ్యిపై చర్చకు సిద్ధం

## గొడవలు చేయడం కాదు..ఆధారాలతో రండి

## వైసిపి సభ్యులకు హోంమంత్రి అనిత సవాల్

అమరావతి, **ఫిబ్రవరి 18, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** :టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై ఏపీ అసెంబ్లీలో తాము చర్చకు సిద్ధమని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. చర్చ కాకుండా రచ్చ చేయాలనుకుంటున్న వైసిపి సభ్యుల తీరుపై మండిపడ్డారు. చేసిన పాపాలు బయటపడకుండా చేస్తున్న రాద్ధాంతంగా అభివర్ణిం చారు. ప్రజాహితం గురించి ఎలాంటి చర్చలకైనా తాము సిద్ధమని సవాల్ చేశారు. ఆధారాలతో రావాలని వైసీపీ సభ్యులకు ఛాలెంజ్ చేశారు. టీటీడీ కల్తీ నెయ్యి విషయంపై చర్చకు సిద్ధమని మంగళవారం సభలోనే మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద అనిత మాట్లాడారు. టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్ తమ ప్రభుత్వానికి ఇచ్చిన రిపోర్టులో అసలు అది నెయ్యి కాదని.. రసాయనాల మిశ్రమమని చెప్పిందని తెలిపారు. గతంలో కూడా పింక్ డైమండ్ గురించి వైసీపీ సభ్యులు సభ సమయాన్ని వృథా చేశారని విమర్శించారు. అధికారుల విచారణలో పింక్ డైమండ్ అనేది లేదని తేలిందన్నారు. హెరిటేజ్ సంస్థ 34 సంవత్సరాలుగా ఉందని.. ఆ సంస్థ నుంచి దేవాలయాలకు నెయ్యి పంపిణీ చేయకూడదనే నిబంధనను తమ ప్రభుత్వం పెట్టిందని స్పష్టం చేశారు. వైసీపీ సభ్యులు సంబంధం లేని విషయాలని సభకు తీసుకువచ్చి రాద్ధాంతం చేస్తే కుదరదని... ఆధారాలు ఉంటే రండి చర్చకు సిద్ధమని హోంమంత్రి అనిత సవాల్ విసిరారు. వైసీపీ నేతలకు దేవుడంటే లెక్క లేదని మండిపడ్డారు. టీటీడీ నెయ్యికి సంబంధించి సేకరణ లేని సంస్థకు జగన్ హయాంలో కాంట్రాక్ట్ ఇచ్చారని, ఆ నెయ్యిలో ఎలాంటి రసాయనాలు కలిపారో కూడా సభలో చర్చిద్దామని ఛాలెంజ్ చేశారు. ఎవరితోనైనా ఆడుకోండని.. కానీ వేంకటేశ్వరస్వామితో ఆటలాడొద్దని హెచ్చరించారు. సాక్షి పేపర్‌లో రాసిన విషయాలని వైసీపీ సభ్యులు సభలో మాట్లాడుతున్నారని హోంమంత్రి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# క్రూర మృగాల అదుపులో

# అధికారుల అలసత్వం

## భయం గుప్పెట్లో గ్రామాలు.

**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 18 రిపబ్లిక్ న్యూస్.**



అడవుల్లో ఉండాల్సిన క్రూర మృగాలు ఎలుగుబంట్లు, గ్రామాలకు సమీపంలో పగలనక, రాత్రి అనక సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుంటే వాటిని గ్రామ పరిసర ల్లోకి పంట పొలాల్లోకి రాకుండా జనాలకు, గ్రామాలకు, సమీపంలో ని పంట పొలాల్లోకి సంచారించకుండా అడవుల్లోకి పారాదోలాల్సి న అటవీ శాఖ అధికారులు తూ తూ మంత్రాలతో సరిపెట్టుకుంటే, ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన పోలీసులు వాటిపట్ల చర్యలు తీసుకోవాల్సింది పోయి, పోలీస్ ల ద్వారా ప్రజలను ఇళ్ల నుంచి బయటకు రావొద్దు, పంట పొలాలకు వెళ్లొద్దు, ఇంటి బయట పాడుకోవద్దు అని వారికి ఉచిత సలహా లు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని గ్రామాల ప్రజలు గగ్గోలు పెడుతున్నారు ఇలా ఐతే ఎన్ని రోజులు పొలాల వద్దకు వెళ్లకుండా ఉండాలి, ఎలా పంట పొలాలను కాపాడుకోవాలి, ఎప్పటి వరకు భయం గుప్పెట్లో జీవించాలి రాత్రి పూట పొలాల వద్దకు వెళ్లకుంటే పంటలను అడవి పందుల బారి నుండి ఎలా కాపాడుకోవాలి మా పంటలు నాశనం కావాల్సిందేనా? . ధైర్యం చేసి రాత్రుల్లో పొలాల వద్దకు వెళితే ఎలుగుబంటి ఎటునుంచి దాడి చేస్తాయో అని భయపడి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవించాల్సి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, వన్య మృగాలను గ్రామాల వైపున పెద్ద పెద్ద శబ్దాలతో వాటిని భయభ్రాంతులకు గురిచేసి గ్రామాలకు దూరంగా అడవుల్లోనికి పారిపోయేలా చేయాల్సింది పోయి ఊరు ఊరు తిరిగి ఉచిత సలహాలు ఊరి వాళ్లకు ఊరటనిస్తాయా అంటూ గ్రామస్తులు వాపోతున్నారు వాటిని అదుపు చేసి రైతులు, ప్రజలను కాపాడి వారికి ధైర్యాన్ని నింపాల్చిన అటవీ శాఖ అధికారులు, నిబంధనలకు నీళ్లు వదిలి దానిని తుంగలో తొక్కి పోలీస్ ల్తో ప్రజల్లో ఇంకా భయాలను మూటకట్టి మా నెత్తిన పెడుతున్నారని




రైతులు, ప్రజలు అధికారులపై విమర్శలు గుప్పిస్తున్నారు,అడవుల్లో నివశించే క్రూర జంతువులు ఊర్లల్లో సంచరించి ప్రజలు, రైతుల ప్రాణాలకు ముప్పుగా వాటిల్లుతుంటే,ఇక వచ్చే వేసవికాలంలో వాటిని అదుపు చేయడం మీ తరం అవుతుందా? అంటూ, వాటి దాడులకు జనాలు బ్రతుకు ఊర్లల్లో ఉండి కాపురాలు చేస్తారా? అని అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం ను పోలీస్ ల ఎదుటే ప్రజలు,రైతులు, ఎండగడుతుంటే సమాధానం దొరక్క అధికారులు నీళ్లు నములు తున్నారని గ్రామస్తులు అన్నారు.

# యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి సన్నిధిలో మాలవిరమణ

## చేసిన వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి







**ఓర్వకల్లు ప్రతినిధి, ఫిబ్రవరి 18, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
బుధవారంఈరోజు నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం యాగంటి క్షేత్రానికి పాతపాడు నుంచి కాలినడకన బయలుదేరి యాగంటి క్షేత్రానికి చేరుకుని "శ్రీ ఉమామహేశ్వర స్వామి" వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు మరియు హోమం నిర్వహించి "మాల విరమణ" చేశారు. అనంతరం "శ్రీ ఉమామహేశ్వర నిత్యాన్నదాన సంస్థ" ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు,పాణ్యం మాజీ ఎమ్మెల్యే శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆయన సతీమణి శ్రీమతి కాటసాని ఉమామహేశ్వరమ్మ మరియు యువనాయకుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహారెడ్డి ఆయన సతీమణి శ్రీమతి కాటసాని రూప శ్రీఈ కార్యక్రమంలో శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మరియు పాణ్యం నియోజకవర్గం సంబంధించి కల్లూరు, ఓర్వకల్లు, గడివేముల,పాణ్యం మండలాల వైఎస్ఆర్సీపీ నాయకులు మరియు కార్యకర్తలు మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# దండం నీ పార్టీకో దండం.

## జనసేన లీడర్ రాజీనామా.. ఆత్మగౌరవం దెబ్బతిన్న చోట ఉండలేం..

**ఏపీ బ్యూరో, ఫిబ్రవరి 18 - (రిపబ్లిక్ న్యూస్) -**
మదనపల్లి :- జనసేన పార్టీ లో ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే కింది స్థాయి నాయకులు మరియు కార్యకర్తలలో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది. పార్టీ కోసం మొదటి నుండి ప్రాణాలు పెట్టి పనిచేసిన వాళ్ళందరూ ఇప్పుడు వరుసగా రాజీనామాలు చేసి బయటకు వెళ్ళిపోతున్నారు. కేవలం పై స్థాయిలో ఉన్న కొద్దిమందికి మాత్రమే గౌరవం దక్కుతుందని, పార్టీ కోసం కష్టపడిన సామాన్యులను కనీసం పట్టించుకునే నాథుడే లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కింది స్థాయి నాయకత్వాన్ని తీవ్రంగా అవమానిస్తున్నారని, అధిష్టానం కూడా ఇలాంటి విషయాలను సరిదిద్దడంలో విఫలమవుతోందని చాలా మంది ఆవేదన చెందుతున్నారు. ఎంతో నమ్మకంతో పార్టీ అధికారంలోకి వస్తే తమకు మంచి గుర్తింపు వస్తుందని ఆశించిన వారందరికీ ఇప్పుడు నిరాశే మిగులుతోంది.



తాజాగా ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలంలో జనసేన అధ్యక్షుడు రాంబాబు రాజీనామా చేస్తూ లేఖ రాశారు. అక్కడ పార్టీ కోసం శక్తికి మించి పనిచేసిన నాయకులు కూడా ఇప్పుడు పదవులకు స్వస్తి చెబుతున్నారు. స్థానిక ఎమ్మెల్యేల వైఖరి వల్ల అడుగడుగునా అవమానాలు ఎదురవుతున్నాయని, కనీసం మండలంలో జరిగే కార్యక్రమాల సమాచారం కూడా తమకు ఇవ్వడం లేదని వారు వాపోతున్నారు. పార్టీ అధికారంలో ఉన్నా కూడా ఒక సామాన్య కార్యకర్తగా కనీస మర్యాద దక్కకపోవడం దారుణమని అంటున్నారు. ఈ అవమానాలను భరిస్తూ పార్టీలో కొనసాగడం కంటే బయటకు వచ్చేయడమే మంచిదని భావిస్తున్నారు. పార్టీలో ఉన్నత వర్గాలకు లేదా బాగా డబ్బు ఉన్న వాళ్ళకే ప్రాధాన్యత ఇస్తున్నారని, తమలాంటి బీసీ సామాజిక వర్గాలకు చెందిన నేతలను చిన్నచూపు చూస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వెన్నంటే ఉండి పోరాడిన వారిని ఇప్పుడు పక్కన పెట్టడం వల్ల క్యాడర్ లో అసంతృప్తి జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. పదవులు మరియు గౌరవం కేవలం కొంతమందికే పరిమితం కావడం వల్ల క్షేత్రస్థాయిలో పార్టీ బలహీనపడే అవకాశం ఉంది. ఒక మండల అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తికి కూడా మండలంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉందంటే అది ఎంతటి దారుణమైన విషయమో అర్థం చేసుకోవచ్చు. ఆత్మగౌరవం ముఖ్యమని భావించే ఏ నాయకుడైనా ఇలాంటి పరిస్థితుల్లో పార్టీలో ఉండటం కష్టమని బహిరంగంగానే చెబుతున్నారు. ఇలాంటి వరుస రాజీనామాలు పార్టీ భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధినాయకత్వం కింది స్థాయి నేతల గోడును పట్టించుకోకపోతే పరిస్థితి ఇంకా చేయి దాటిపోయే ప్రమాదం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. నమ్ముకున్న వాళ్ళను నట్టేట ముంచడం ఏమాత్రం సరైన పద్ధతి కాదని కార్యకర్తలు గుర్రుగా ఉన్నారు. తరతరాలుగా రాజకీయాల్లో ఉన్న వారికే పెద్దపీట వేస్తూ కొత్తగా వచ్చిన వారిని తొక్కేయడం వల్ల పార్టీ తన మూలాలను కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఇలాంటి అసంతృప్తి చల్లారకపోతే రాబోయే రోజుల్లో మరిన్ని రాజీనామాల పరంపర కొనసాగే సమీకరణాలు కనిపిస్తున్నాయి..

# గ్రామ, పట్టణాల అభివృద్ధి లక్ష్యం కావాలి !

**ఫిబ్రవరి 18, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

గ్రామాలు, పట్టణాల ఎన్నికలు పూర్తిక ఆవడంతో ఇక అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి సాగించే బాధ్యత సిఎం రేవంత్‌పై ఉంది. ఎన్నికల్లో ఎన్ని రాజకీయాలు చేసినా, అభివృద్ధి విషయంలో సమన్వయంతో అందరినీ కలుపుకుని పోవాల్సి ఉంటుంది. రానున్నది వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాల్సి ఉంది. మంచినీరు, పారిశుద్యం లాంటి సమస్యలు రాజ్యమేలుతున్నాయి. గ్రామస్థాయిలో అవినీతి విపరీతంగా ఉంది. పంచాయితీ వ్యవహారాలను, మున్సిపల్ వ్యవహారాలను పారదర్శకంగా సాగించాలి. పూర్తిస్థాయి కంప్యూటీకరణతో పనులను వేగంగా జరిగేలా చూడాలి. ఎందుకంటే అవినీతిరహిత, పారదర్శక పాలన అన్నది గ్రామాల నుంచే ప్రారంభం కావాలి. మున్సిపాలిటీల్లో కూడా పారదర్శక విధానాలకు పెద్దపీట వేయాలి. మంచినీరు, పారిశుధ్య పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి. నిధుల విడుదలలో కూడా రాజకీయాలు లేకుండా చూడాలి. గ్రామాభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర అత్యంత కీలకం. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు, మున్సిపల్ ఛైర్మన్లకు పాలనా పరమైన అవగాహన కల్పించాలి. ఇప్పటికే పంచాయతీల సర్పంచ్‌లకు విడతల వారీగా శిక్షణ అందిస్తున్నారు. మున్సిపల్ ఛైర్మన్లకు, వైఎస్ ఛైర్మన్లకు కూడా శిక్షణ అందించాలని సిఎం నిర్ణయించారు. అందువల్ల



పాలనా పరంగా ప్రజలకు సేవ చేసేలా శిక్షణ ఇవ్వాలి. చేయిచాపే విధానాలకు స్వస్తిపలకాలి. ఈ విషయంలో వారికి కఠినమైన ఆదేశాలు ఇవ్వాలి. పంచాయతీరాజ్ చట్టం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, సామాజిక బాధ్యతలు, పారదర్శక పాలన అంశాలపై సవివరంగా మార్గనిర్దేశం చేస్తున్నారు. సర్పంచ్‌లు గ్రామంలో జరుగుతున్న ప్రతీ అభివృద్ధి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. ఇకపోతే కొత్తగా కొలువుదీరిన మున్సిపల్ పాలకవర్గాలకు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ఇచ్చిన హామీలను నెరవేర్చడం సవాల్‌గా మారనుంది. పట్టణాల్లో ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా మారింది. పట్టణాల్లో రోడ్లు, డ్రైనేజీలు కంపుకొడుతున్నాయి. అనేక వార్డుల్లో తాగునీటి సమస్యల నెలకొన్నది. విలీన గ్రామాలు, శివారు పల్లెల్లో కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయి. మున్సిపాలిటీల్లో పాలన గాడి తప్పింది. మౌలిక సదుపాయాలను కల్పించడంలో అధికార యంత్రాంగం ఘోరంగా విఫలమైంది. మరోపక్క పట్టణాలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అనుమతులు లేకుండా నిర్మాణాలను చేపడుతున్నా, పట్టణ ప్రణాళికశాఖ అడ్డుకోలేకపోతున్నది. పట్టణంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనా, పనులు ప్రారంభంకాక పోవటంతో అభివృద్ధికి నోచుకోవడంలేదు. మరోపక్క పారిశుద్ధ్య నిర్వహణ పనులు సక్రమంగా చేపట్టడం లేదు. ఇన్ని సమస్యలు, సవాళ్ల మధ్య కొత్త పాలకవర్గం బోధన్ మున్సిపాలిటీలో పాలనా పగ్గాలు చేపట్టింది. వీధి కుక్కల బెడద గ్రామాలు మొదలు, పట్టణ్యాల వరకు ఉంది. కోతుల సమస్య అత్యంత దారుణంగా ఉంది. వీటి నివారణకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. లేకుంటే ఇదో పెద్ద సమస్యలగా పరిణమించడం ఖాయం. దోమలు విజృంభిస్తున్నాయి. దీనికితోడు అంటువ్యాధుల బెడద ఉంది. మిషన్ భగీరథ పేరుతో ఊదరగొట్టినా పాత మంచినీటి పథకాలకే కొత్తగా పేరు పెట్టారు. ఎక్కడా సక్రమంగా మంచినీటి వ్యవస్థ లేకుండా పోయింది. తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో పలు పట్టణాల్లో కొత్తగా వెలసిన శివారు కాలనీలకు తాగునీరు అందడంలేదు. తరచుగా తాగునీటి పైప్‌లైన్లు పగిలిపోతున్నాయి. తాగునీటి లీకేజీలను అరికట్టడం మున్సిపాలిటీలకి సమస్యగా మారింది. ఈ దశలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం 'అమృత్ 2.0' పథకం కింద పనులు చేపట్టి త్వరితగతిన పూర్తిచేయాల్సి ఉంటుంది. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ఈ పనులు నత్తనడకన జరుగుతున్నాయి. వచ్చే వేసవినాటికి తాగునీటి పైప్‌లైన్ల ఏర్పాటు పూర్తిచేయాల్సిన బాధ్యత కొత్త పాలకవర్గంపై ఉంది. పెద్ద గ్రామాలను మున్సిపాలిటీలుగా మార్చారు. పలు శివారు గ్రామాలను కలిపేసారు. మున్సిపాలిటీలో పదేండ్ల క్రితం చుట్టుపక్కల ఉన్న గ్రామాలు విలీనమయ్యాయి. అక్కడి ప్రజలపై పన్నుల భారం పెరిగిందే తప్ప, అందుకు తగిన అభివృద్ధి పనులు చేపట్టడంలేదు. ముఖ్యంగా పట్టణ శివారుల్లోని కాలనీలు కనీసం రోడ్లు, డ్రైనేజీలకు నోచుకోవడం లేదు. శ్మశాన వాటికల సమస్య తీవ్రంగా ఉంది. పట్టణాల్లో కొన్నిచోట్ల దాతల సహకారంతో పునర్నిర్మించినా వందలవేల సంఖ్యలో శ్మశాన వాటికలు అధ్వాన్నంగా ఉన్నాయి. ఇకపోతే ఇంటింటికీ చెత్త సేకరణ రోజు విడిచి రోజు జరుగుతున్నప్పటికీ, ఈ సేకరణ సక్రమంగా జరగడంలేదు. పారిశుధ్య కార్మికుల కొరత, సరిపడా చెత్త వాహనాలు లేకపోవడం ఇందుకు కారణం. పెద్ద రోడ్లను శుభ్రపరిచే స్వీపింగ్ మెషిన్లను రంగంలోకి దింపాల్సి ఉంది. ఓపెన్ డ్రెయినేజీల కారణంగా అనేక పట్టణాల్లోని వార్డుల్లో దుర్గంధం వ్యాపిస్తున్నది. నీటి సరఫరా వ్యవస్థ సక్రమంగా లేదు. మిషన్ భగీరథ పైప్‌లైన్లు సరైన నిర్వహణలేక తరచూ లీకేజీలు అవుతున్నాయి. వార్డుల్లో పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నా పట్టించుకునే నాథుడేలేడు. దోమల బెడద తీవ్రంగా ఉంది. ఫాగింగ్ జాడనే లేదు. ఈ సమస్యలన్నీ ఇప్పటికిప్పుడు వచ్చినవి కావు. ఏళ్లుగా రాజ్యమేలుతున్నాయి. సరైన పద్ధతిలో పరిష్కారం చేయలేదు. వీటిని పరిశీలించి పరిష్కరించడం ద్వారా సిఎం రేవంత్ రెడ్డి మేలైన పాలనకు బాటలు వేయాలి.

# దేశ వ్యతిరేక శక్తులతో రాహుల్ మిలాఖత్

**తరచూ వారితో సమావేశం అవుతున్నారు**

**విదేశీ పర్యటనల్లో ఇదే జరుగుతోంది**

**కేంద్రమంత్రి కిరణ్ రిజజు సంచలన వ్యాఖ్యలు**




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 18, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత , లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ పై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర ఆరోపణలు చేశారు. రాహుల్‌గాంధీకి భారత వ్యతిరేక శక్తులతో సంబంధాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. విదేశీ పర్యటనల సమయంలో విపక్షనేత వేర్పాటువాదులు, మావోయిస్టులు, అమెరికాకు చెందిన ప్రముఖ పెట్టుబడిదారుడు జార్జిసోరస్ లాంటి వ్యక్తులతో సమావేశమవు తున్నారని అన్నారు. దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలిపే ఆయన జాతీయ భద్రతకు చాలా ప్రమాదక రమని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రిజిజు ఈ వ్యాఖ్యలు చేశారు. అదేవిధంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి ప్రతిపక్షాలు సిద్ధమవడంపై కూడా రిజిజు మాట్లాడారు. ప్రతిపక్షాలపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ నేతలు, ముఖ్యంగా రాహుల్‌గాంధీ వారి వ్యాఖ్యలతో చర్చలకు అంతరాయం కలిగిస్తారని అన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడూ ఆయనలాంటి ప్రతిపక్ష నేతను చూడలేదని రిజిజు విమర్శించారు. పార్లమెంట్ సమావేశాలు జరగనీయకూడదనే ఉద్దేశంతో కాగితాలు విసిరేయడం, నినాదాలు చేస్తూ వాకౌట్ చేయడం వంటి చిన్న పిల్లల చర్యలు చేస్తుంటారని అసహనం వ్యక్తంచేశారు. రాహుల్‌గాంధీ ఇలా సభకు అంతరాయం కలిగించడంవల్ల ప్రజల సమస్యల గురించి మాట్లాడాలనుకునే వారికి అవకాశం దక్కట్లేదని చెప్పారు. అమెరికా ప్రభుత్వానికి భారత్ తలొగ్గిందని, జాతీయ ప్రయోజనాలతో రాజీ పడుతోందని ఇటీవల లోక్‌సభలో రాహుల్ ఆరోపించారు. అయితే రాహుల్ తన వ్యాఖ్యలతో దేశాన్ని తప్పుదారి పట్టిస్తున్నారని బీజేపీ పార్లమెంట్ సభ్యుడు నిషికాంత్ దూబే విమర్శించారు. ఫిబ్రవరి 12న లోక్‌సభలో రాహుల్‌కు వ్యతిరేకంగా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాహుల్ పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరారు. ఈ నేపథ్యంలో రాహుల్‌పై కిరణ్ రిజిజు తాజా వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

# యూట్యూబ్ వీడియో ప్లాట్‌ఫామ్‌లో సాంకేతిక సమస్య

**పలుదేశాల్లో వీడియో ప్లేకు అంతరాయం**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 18, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**



ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ సేవల్లో అంతరాయం నెలకొంది. మంగళవారం రాత్రి నుంచి ప్రపంచవ్యాప్తంగా యూట్యూబ్ సేవలు నిలిచిపోయాయి. మొబైల్, కంప్యూటర్లలో యూట్యూబ్ ఓపెన్ చేస్తుంటే ఎర్రర్ అని చూపిస్తోంది. కొంతమందికి యూట్యూబ్ వీడియోలు లోడ్ కావడం లేదు. దీంతో ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది యూజర్లు ఫిర్యాదు చేస్తున్నారు. అమెరికాలోనే మూడు లక్షలకు పైగా యూజర్లు డౌన్ డిటెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అవుట్‌టేజ్ ట్రాకింగ్ సైట్ డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. ఈ సమస్య మంగళవారం రాత్రి 8 గంటలకు అమెరికాలో మొదలైంది. తమ వెబ్‌సైట్‌కు అమెరికాలో 3,20,000 కంటే ఎక్కువ మంది ఫిర్యాదు చేశారు. ఇండియా నుంచి కూడా 18 వేలకు పైగా ఫిర్యాదులు వచ్చాయి. వీడియోలు ప్లే కావడం లేదని, సెర్చ్ రిజల్ట్ కనిపించడం లేదని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. యూట్యూబ్ సాంకేతిక సమస్యలపై ఆ సంస్థ యాజమాన్యం స్పందించింది. స్ట్రీమింగ్‌లో సమస్యలు ఎదురవుతున్నట్లు తమకు ఫిర్యాదులు అందాయని తెలిపింది. సమస్కయ పరిష్కారం కోసం పనిచేస్తున్నామని పేర్కొంది.

# యాదగిరిగుట్టలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**స్వస్తివాచనంతో ఉత్సవాలకు శ్రీకారం**

**యాదగిరిగుట్ట,ఫిబ్రవరి 18, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహా స్వామి ప్రధాన ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ మూలవర్యుల అనుమతితో నిజాభిషేకం, విశ్వక్సేనారాధన, జలపూజ, పుట్టమట్టిలో నవధాన్యాలు నాటడంతోపాటు స్వస్తివాచనం వంటి వైద్యుశ్య కార్యక్రమాలతో బుధవారం బ్రహ్మోత్సవాలకు ఆలయ అర్చకులు, అధికారులు శ్రీకారం చుట్టారు. ఉదయం 10 గంటలకు స్వస్తివాచన ఘట్టాన్ని ప్రారంభించారు. సకల దేవకోటిని ఉత్సవాలకు విచ్చేసి సర్వలోకాలకు క్షేమాన్ని కలిగించమని వేడుకునే కార్యక్రమం పాంచరాత్రాగమ శాస్త్ర ప్రకారం జరిపారు. తొలి పూజల్లో కలెక్టర్ హనుమంతరావు, ఆలయ ఆనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి, ఈవో భవాని శంకర్, డీఈవో భాస్కర్ శర్మ, ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు. లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం



నుంచి ఈ నెల 28 వ తేదీ వరకు జరుగనున్నాయి. 24న స్వామివారి ఎదుర్కోలు, 25న తిరుకల్యాణం, 28న అష్టోత్తర శతఘటాభిషేకం నిర్వహించి ఉత్సవాలకు ముగింపు పలుకనున్నారు. ఉత్సవాల సందర్భంగా నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, సుదర్శన నారసింహ హోమం, జోడు సేవలు, ఏకాదశి లక్ష పుష్పార్చనలను అధికారు రద్దు చేశారు.

బ్రహ్మోత్సవాల వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం 18 న స్వస్తి వాచనం, విష్వక్సేన ఆరాధన, సాయంత్రం మత్స్యగ్రహణం, అంకురార్పణ ఉంటుంది. 19న ఉదయం 11 గంటలకు ధ్వజారోహణం, సాయంత్రం భేరి పూజ చేపడతారు. ఫిబ్రవరి 20 న ఉదయం మత్స్యావతార అలంకారం, సాయంత్రం శేష వాహన సేవ వేదపారాయణములు. రాత్రి 7 గంటలకు శేష వాహన సేవ, 21 న ఉదయం వటపత్రశాయి అలంకార సేవ, రాత్రి హంసవాహన సేవ,22 న శ్రీ కృష్ణాలంకార సేవ, రాత్రి పొన్న వాహనసేవ చేపడతారు.

23 న ఉదయం గోవర్ధన గిరి ధారి, సాయంత్రం సింహ వాహన సేవ ఉంటుంది. 24న జగన్మోహినీ అలంకార సేవ, అశ్వ వాహనం పై రాత్రి ఎదుర్కోలు వేడుక చేస్తారు. 25న రాత్రి స్వామివారి తిరుకల్యాణ మహోత్సవం, 26న రాత్రి 8 గంటలకు దివ్వవిమాన రథోత్సవం,27 న స్వామి వారి చక్రతీర్థ స్నానం.

ఫిబ్రవరి 28 న గర్భాలయంలోని మూలవరులకు నిర్వహించే సహస్ర ఘటాభిషేకంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి అవుతాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకున్నారు.

# కొలంబోకు సొంత దుడ్లతోనే వెళ్లా

**వైకాపా ఆరోపణలను తిప్పికొట్టిన లోకేశ్**

అమరావతి**ఫిబ్రవరి 18 (గుడివాడ మెయిల్)::** ఇటీవల కొలంబోలో జరిగిన భారత్‌-పాక్ మ్యాచ్‌కు తన సొంత ఖర్చుతో వెళ్లానని ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ధనం ఖర్చు చేసి వెళ్లినట్లు వైకాపా సొంత మీడియాలో జరిగిన ప్రచారాన్ని ఆయన ఖండించారు. తనకు అంతటి దుస్థితి పట్టలేదన్నారు. ఇది పూర్తిగా తన వ్యక్తిగతమన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఫ్లైట్ టికెట్టూ నాదే! మ్యాచ్ టికెట్టూ నాదే! నా దుడ్లతో నేను మ్యాచ్ చూస్తిని.. నీ దుడ్లు ఏమైనా ఖర్చు చేస్తినా జగన్? అని లోకేశ్ తనదైన శైలిలో పేర్కొన్నారు. శాసన మండలిలో వైకాపా పక్ష నేత బొత్స సత్యనారాయణ ఆ పార్టీ సభ్యులపై పట్టు కోల్పోయారని నారా లోకేశ్ అన్నారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. ఒకే పార్టీ నుంచి ఇద్దరు ఎమ్మెల్సీలు పరస్పర విరుద్ధంగా రెండు వాయిదా తీర్మానాలు ఇచ్చారని చెప్పారు. ఒకరు కల్తీ లడ్డూపై.. మరొకరు ఇందాపూర్ డెయిరీపై చర్చ కోరుతున్నారన్నారు. వారి కొట్లాటలో ఎవరు పైచేయి సాధిస్తారోనని తమకు ఆసక్తిగా ఉందని చెప్పారు. సభలో తమ స్ట్రాటజీ ఏంటో చూస్తారుగా అని లోకేశ్ వ్యాఖ్యానించారు.

# తెలుగు రాష్ట్రాల్లో కోర్టులకు బాంబు బెదిరింపులు

**రంగంలోకి దగిన బాంబ్ స్క్వాడ్ బృందాలు**



**హైదరాబాద్/అమరావతి,ఎఫిబ్రవరి 18, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

తెలుగు రాష్ట్రాల్లోని పలు కోర్టులకు బుధవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. హైదరాబాద్‌లోని నాంపల్లి, కరీంనగర్, రాజమహేంద్రవరం, అనంతపురం కోర్టులకు ఈ బెదిరింపులు వచ్చాయి. దాంతో ఆయా కోర్టుల్లో బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం కోర్టుకు ఉదయం బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. దీంతో కోర్టు సిబ్బంది త్రీ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. దాంతో కోర్టు ప్రాంగణంలో బాంబు, డాగ్ స్క్వాడ్‌లతో పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ బాంబు కాల్ రావడంతో.. న్యాయవాదులు, కక్షిదారులను కోర్టు ప్రాంగణం నుంచి పోలీసులు బయటకు పంపేశారు. అలాగే ఈ కాల్ ఎక్కడి నుంచి వచ్చిందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు కోర్టులో ఎక్కడా బాంబు ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో ఈ ఫోన్ కాల్ ఆకతాయి చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. మరోవైపు అనంతపురం కోర్టుకూ ఇదే తరహ ఫోన్ కాల్ వచ్చింది. ఇక తెలంగాణలో పలు కోర్టులకు ఈ-మెయిల్స్ ద్వారా బాంబు బెదిరింపులు అందాయి. ఆ జాబితాలో నాంపల్లి కోర్టు సైతం ఉంది. మధ్యాహ్నం 12.05 గంటలకు కోర్టుల్లో బాంబు పేలుతుందంటూ ఈ మెయిల్‌లో అగంతకులు పేర్కొన్నారు. దాంతో కోర్టులోని సిబ్బంది, న్యాయవాదులు, కక్షిదారులను బయటకు పంపి పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. అలాగే కరీంనగర్ కోర్టులో సైతం తనిఖీలు కొనసాగుతున్నాయి. గతంలో సైతం ఇదే తరహాలో కోర్టులకు బాంబు బెదిరింపులు వచ్చాయి. అయితే మళ్లీ అలాగే బాంబు బెదిరింపులు రావడంతో పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. దాంతో కోర్టుల్లో బాంబు, డాగ్ స్క్వాడ్‌తో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలు ఇంకా కొనసాగుతున్నాయి.

# ఇద్దరు మావోల లొంగుబాటు

**పునరావాసం కల్పిస్తామన్న అల్లూరి జిల్లా ఎస్పీ**

పాడేరు**ఫిబ్రవరి 18, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

ఛత్తీస్‌గఢ్‌లోని మాడేరియా డివిజన్ కమిటీకి చెందిన ఇద్దరు మావోయిస్టులు ఆంధ్ర పోలీసుల ఎదుట లొంగిపోయారు. బుధవారం అల్లూరి జిల్లా ఎస్పీ అమితి బర్దార్ ఎదుట వీరు స్వచ్ఛందంగా లొంగిపోయారు. అనంతరం జిల్లా ఎస్పీ బర్దార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ, పునరావాస పథకాలను పూర్తిగా వినియోగించుకుని గౌరవప్రదమైన, శాంతియుత జీవితం గడపాలని లొంగిపోయిన మావోయిస్టులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వ ప్రాయోజిత శిక్షణ కార్యక్రమాల ద్వారా నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని వారికి సూచించారు. అలాగే ఇతర మావోయిస్టులు సైతం సమీప పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛందంగా లొంగిపోవాలన్నారు. అలా కాకుంటే కుటుంబ సభ్యుల ద్వారా.. నేరుగా సీనియర్ పోలీస్ అధికారులను సంప్రదించాలని మావోయిస్టులకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

ఇద్దరు మావోయిస్టుల్లో ఒకరు మహిళా మావోయిస్టు ఉన్నారని తెలిపారు. కడితే హిడిం అలియాస్ అంజు అలియాస్ కరుణ- డివిజినల్ ఏరియా కమిటీ మెంటర్ , బడ్సే భీమా అలియాస్ మనీష్ ఏరియా కమిటీ మెంటర్ గా పని చేశారని ఎస్పీ వివరించారు. వీరిద్దరు పలు నేరాలలో నిందితులను పోలీసులు ఈ సందర్భంగా చెప్పారు. మరో వైపు తాము లొంగిపోవడానికి గల కారణాలను ఈ ఇద్దరు మావోయిస్టులు వివరించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పోలీసుల ఆపరేషన్లు తీవ్రతరం చేశారని చెప్పారు. కొత్త పోలీసు శిబిరాల ఏర్పాటు చేయడం వల్ల మావోయిస్టుల కదలికలు పరిమితం అయ్యాయని వివరించారు. నేపథ్యంలో ప్రాణ భయం ఏర్పడిందని వివరించారు. మావోయిస్టుల పట్ల ప్రజల మద్దతు తగ్గిపోవడం కూడా ఒక కారణమన్నారు. అలాగే సిద్ధాంతాలపై విశ్వాసం కోల్పోయినట్లు చెప్పారు. నిరంతర లొంగుబాట్ల కారణంగా పార్టీ సిద్ధాంతాలపై నిరాశ పెరిగిందని చెప్పారు. ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో జరిగిన వరుస ఎన్‌కౌంటర్లలో పలువురు సీనియర్ మావోయిస్టు నేతలు మరణించడంతో తమ కార్యకలాపాల తీవ్రంగా బలహీనపడ్డాయని చెప్పారు. ప్రభుత్వ పునరావాస విధానాలు, ఉపాధి అవకాశాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ఏపీ ప్రభుత్వం అందిస్తున్న ఆకర్షణీయమైన లొంగుబాటు ప్రయోజనాలు - ఆర్థిక సహాయం, భూమి, ఉద్యోగాలు, సంక్షేమ పథకాలపై అవగాహన కలగడంతో తీవ్రవాదాన్ని విడిచి జన జీవన స్రవంతిలోకి తిరిగి వచ్చామన్నారు.

# మాతృ-శిశు మరణాల నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోండి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల, బ్యూరోఫిబ్రవరి 18 (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
జిల్లాలో మాతృ మరియు శిశు మరణాలను గణనీయంగా తగ్గించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి మాతృ- శిశు మరణాల నివారణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల టంగుటూరు, డబ్ల్యు.కొతపల్లి, యుపిహెచ్‌సి జగజ్జనని నగర్, యుపిహెచ్‌సి అహోబిలం రోడ్ (ఆళ్లగడ్డ), ఎన్.జి.ఓ కాలనీ ప్రాథమిక మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో నమోదైన ఐదు శిశు మరణాలపై కలెక్టర్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రతి కేసును విడివిడిగా పరిశీలించి, కారణాలను విశ్లేషించి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ-శిశు సంక్షేమ శాఖలు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి ప్రమాద గర్భిణీలను ముందుగానే గుర్తించి, అవసరమైన పరీక్షలు, పోషకాహారం, వైద్య సేవలను సమయానికి అందించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. మాతృ-శిశు మరణాలు అత్యంత విషాదకరమైనవే కాకుండా వ్యవస్థలో ఉన్న లోపాలను స్పష్టంగా చూపిస్తున్నాయని, ఇకపై నిర్లక్ష్యం ఏ స్థాయిలోనూ సహించేది లేదన్నారు. ప్రతి గర్భిణీ, ప్రతి శిశువు భద్రత ప్రభుత్వానికి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. గర్భిణీలను ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవం జరిగేలా సమగ్ర పర్యవేక్షణ చేయాలని సూచించారు. బాల్య వివాహాలు, టీనేజ్ గర్భధారణలు మాతృ-శిశు మరణాలకు ప్రధాన కారణాలని పేర్కొంటూ, వాటిని పూర్తిగా అరికట్టేందుకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణీలను తొలిదశలోనే నమోదు చేసి, హైరిస్క్ కేసులను గుర్తించి పైస్థాయికి నివేదించాలని కలెక్టర్ ఆదేశించారు.పుట్టిన ప్రతి శిశువు ఆరోగ్యంగా ఉండేలా క్షేత్రస్థాయి సిబ్బంది క్రమశిక్షణతో పనిచేయాలన్నారు. సేవలందించడంలో ఏ విధమైన నిర్లక్ష్యం జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు అని కలెక్టర్ స్పష్టం చేసారు. ఈ సమావేశంలో అడిషనల్ డీఎంహెచ్వో డా. శారదాబాయి, ఎంసిహెచ్ నోడల్ అధికారి డా. ప్రసన్నలక్ష్మి, ప్రోగ్రాం అధికారి డా. ఎస్.ఎస్. శ్రీజ, నంద్యాల సర్వజన ఆసుపత్రి గైనకాలజీ విభాగం డా. పి. పద్మజ, శిశువిభాగం డా. రవీంద్రనాథ్ రెడ్డి, ఐసీడీఎస్ పీడీ లీలావతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పి-4 కార్యక్రమం ద్వారా 50,038 బంగారు కుటుంబాల గుర్తింపు

## బంగారు కుటుంబాలు - మార్గదర్శుల మ్యాపింగ్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



**నంద్యాల, బ్యూరోఫిబ్రవరి 18( ప్రజా రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలో పేదరిక నిర్మూలన లక్ష్యంగా అమలు చేస్తున్న పి-4 (ప్రభుత్వప్రైవేటుప్రజల భాగస్వామ్యం) కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో పి-4 కార్యక్రమం పురోగతిని సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏ కుటుంబమూ పేదరికంతో బాధపడకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పి-4 కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుర్తించిన బంగారు కుటుంబాలను మార్గదర్శకులతో అనుసంధానం చేసి, వారు అందిస్తున్న సహాయ వివరాలను పి4 పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు జిల్లాలో పేదరికంతో బాధపడుతున్న 50,038 బంగారు కుటుంబాలను గుర్తించినట్లు కలెక్టర్ వెల్లడించారు. వారికి అవసరమైన ఆర్థిక, సామాజిక, జీవనోపాధి సహాయాన్ని అందించేందుకు తొలి దశలో 4,311 మార్గదర్శులను ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరిలో 40,837 బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకుని సహాయం అందించేందుకు ముందుకు వచ్చినట్లు పేర్కొన్నారు. ఇంకా 9,201 బంగారు కుటుంబాలకు మార్గదర్శుల మ్యాపింగ్ పూర్తి కాలేదని, మిగిలిన కుటుంబాలను "స్వర్ణ గ్రామం" పరిధిలో అర్హులైన మార్గదర్శులతో అనుసంధానం చేసి ఈ నెలాఖరు నాటికి పూర్తి స్థాయిలో మ్యాపింగ్ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా, మొత్తం ఎన్ని బంగారు కుటుంబాలకు ఎన్ని మార్గదర్శులను నియమించారో, అందులో ఎంతమందిని లైసన్ (సమన్వయం) చేశారో పూర్తి వివరాలను సమగ్రంగా నమోదు చేసి పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. డేటా నమోదు విషయంలో నిర్లక్ష్యం వహించరాదని, పారదర్శకతతో పని చేయాలని హెచ్చరించారు. పి-4 కార్యక్రమం ద్వారా ప్రభుత్వప్రైవేటుప్రజల భాగస్వామ్యంతో సమగ్ర అభివృద్ధి సాధించడమే లక్ష్యమని, ప్రతి అర్హ కుటుంబానికి అవసరమైన చేయూత అందేలా అధికారులు కట్టుదిట్టంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సిపిఓ ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో సి & డి ప్లాంట్ నిర్మాణం వేగవంతం చేయాలి

## జూన్ 5లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశం



**నంద్యాల, బ్యూరోఫిబ్రవరి 18 (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
నంద్యాల పట్టణంలో నిర్మాణ & ధ్వంస వ్యర్థాల (సిడి వేస్ట్) నిర్మాణ పనులను 2026 జూన్ 5వ తేదీ నాటికి తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో నిర్మాణ & ధ్వంస వ్యర్థాల సమర్థ నిర్వహణ కోసం ప్రతిపాదించిన సి & డి ప్లాంట్ స్థాపన, ప్రారంభం మరియు ప్లాంటేషన్ కార్యక్రమాల పురోగతిపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పర్యావరణ ఇంజనీర్ పి.వి. కిషోర్ రెడ్డి, నంద్యాల ఆర్డీఓ సి. విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న, ఏపీ ఐ ఐ సిజోనల్ మేనేజర్ వై. మధుసూదన్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో సి & డి ప్లాంట్ నిర్మాణ పనులను 2026 జూన్ 5వ తేదీ నాటికి తప్పనిసరిగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా, పట్టణ అభివృద్ధిని సమన్వయం చేస్తూ ఈ ప్లాంట్‌ను సమయానికి పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సి & డి వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ ద్వారా పట్టణంలో స్వచ్ఛత, పర్యావరణ సమతుల్యత మెరుగుపడుతుందని తెలిపారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి ఆలస్యం లేకుండా వేగవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్లాంట్‌కు సంబంధించిన డీటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డిపిఆర్) ను సిద్ధం చేయాలని ఏపీ జోనల్ మేనేజర్ ను కలెక్టర్ ఆదేశించారు. ప్రాజెక్ట్‌లో అవసరమైన సాంకేతిక అంశాలు, వ్యయ అంచనాలు, పర్యావరణ అనుమతులు తదితర అంశాలు స్పష్టంగా ప్రతిబింబించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

# పారా బ్యాడ్మింటన్ జిల్లా జట్టు ఎంపిక పోటీలు

**నంద్యాల ఫిబ్రవరి 18 (రిపబ్లిక్ న్యూస్) :**
త్వరలో ఆంధ్రప్రదేశ్ పారా(దివ్యాంగ) స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగనున్న రాష్ట్రస్థాయి పారా బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొనే నంద్యాల జిల్లా దివ్యాంగుల బ్యాడ్మింటన్ జట్టు ఎంపిక పోటీలు ఆదివారం నంద్యాలలో నిర్వహించబడతాయి. రాష్ట్రస్థాయి పోటీలలో విజేతలుగా నిలిచిన వారు హైదరాబాదులో జరగనున్న ఏడవ జాతీయ పారా బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొనే అవకాశం ఉంటుంది. నంద్యాల జిల్లా జట్టు ఎంపిక పోటీలలో పాల్గొనడానికి ఆసక్తి ఉన్నవారు శనివారం సాయంత్రం లోపు తమ పేర్లను నంద్యాల బాలాజీ కాంప్లెక్స్ లో ఉన్న నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో నమోదు చేసుకోవలసి ఉంటుంది. ఇతర వివరాలకు జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎంపీ వి రమణయ్య ఫోన్ నెంబర్ 9849346206 ద్వారా తెలుసుకోవచ్చు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రవి కృష్ణ, ఎం.పీ.వి.రమణయ్య, ఉపాధ్యక్షులు బాబా ఫక్రుద్దీన్, కార్యవర్గ సభ్యులు వెంకటరావు దివ్యాంగ క్రీడాకారులను కోరారు.




**పారా బ్యాడ్మింటన్ పోటీల వివరాలు తెలియజేస్తున్న నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, కార్యదర్శి రమణయ్య, ఉపాధ్యక్షులు బాబా ఫక్రుద్దీన్, కార్యవర్గ సభ్యులు వెంకటరావు.**

# జ్యువెలర్స్ షాపులో వెండి పట్టీలు దొంగతనం

# ఇద్దరు మహిళలు అరెస్ట్

## సిఐ సుధాకర్ రెడ్డిని, వారి సిబ్బంది అభినందించిన జిల్లా ఎస్పీ



**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 18, (రిపబ్లిక్ న్యూస్):** బంగారు షాపులలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు మహిళలను బుధవారం ఒకటవ పట్టణ సీఐ సుధాకర్ రెడ్డి, వారికి ఇబ్బంది అరెస్టు చేసి, వారి నుండి సుమారు 17 తులాల వెండి పట్టీలను స్వాధీనము చేసుకున్నారు. ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 12 తేదీన బంగారు అంగళ్ళ వీధిలో ఉన్న ఓ జ్యూవెల్లర్స్ షాపులోకి ఇద్దరు ఆడవాళ్ళు వెండి పట్టీలు కొనుగోలు చేయడానికి వచ్చినట్లు నటించి, షాపులో సుమారు 17 తులాలు గల వెండి పట్టీలను దొంగిలించినారని, ఈ ఘటనపై బాధితుడు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగింది. దర్యాప్తు సమయంలో లభించిన సీసీ ఫుటేజ్ ఆధారంగా స్థానిక ఆర్టీసీ బస్ స్టాండ్ ఔట్ గేట్ సమీపములో అరెస్టు చేశార. స్వాధీనం చేసుకున్న వెండి వస్తువులు సుమారు 17 తులాలు గల రెండు జతల వెండి పట్టీలు ఉన్నాయి. వీరిపై గతంలోనెల్లూరు, తిరుపతి ప్రాంతాలలో కూడా కేసులు వున్నాయి.

# అసెంబ్లీని సందర్శించిన విద్యార్థులు

## వారితో మాటామంతీ నిర్వహించిన స్పీకర్

అమరావతి, **ఫిబ్రవరి 18, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
అసెంబ్లీ సమావేశాలు వీక్షించడానికి బుధవారం కూడా కొందరు విద్యార్థులు వచ్చారు. ఈ క్రమంలో అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు విద్యార్థులతో మాటామంతి నిర్వహించారు. అసెంబ్లీలో జరిగే చర్చలు ఎలా ఉన్నాయని విద్యార్థులను ప్రశ్నించారు. చర్చలు బాగా జరుగుతున్నాయని విద్యార్థులు చెప్పారు. సీఎం చంద్రబాబును చూడాలని ఉందని చెప్పారు విద్యార్థులు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశాఖపట్నం రావడంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అక్కడికి వెళ్లారని అధికారులు చెప్పారు. అసెంబ్లీ సమావేశాలు చూసిన పలువురు విద్యార్థులు తమకు పోలవరం ప్రాజెక్టు కూడా చూడాలని ఉందన్నారు. ఈసారి నుంచి విద్యార్థులకు పోలవరం ప్రాజెక్టుని కూడా సందర్శించే అవకాశం కల్పిస్తామని స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాటిచ్చారు. తమకు అసెంబ్లీ సమావేశాలు నేరుగా చూడటం కొత్త అనుభూతి కలిగిందని విద్యార్థులు పేర్కొన్నారు.



# ఫ్యాక్టరీలలో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు చేయాలి

## అత్యవసర ఎగ్జిట్లు, మాక్ డ్రిల్స్ తప్పనిసరి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, బ్యూరోఫిబ్రవరి 18( ప్రజా రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలోని ఫ్యాక్టరీలు, కర్మాగారాలలో సంభవించే అగ్ని ప్రమాదాలు మరియు ఇతర పారిశ్రామిక విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రతి యూనిట్‌లో అత్యవసర సిద్ధత తప్పనిసరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విపత్తుల నిర్వహణ సమితి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఫ్యాక్టరీలు, కర్మాగారాలలో క్రమం తప్పకుండా అత్యవసర మాక్ డ్రిల్స్ నిర్వహించాలని ఆదేశించారు. కార్మికులకు ఫస్ట్ ఎయిడ్ శిక్షణ అందించడంతో పాటు, ప్రమాద సూచికల బోర్డులు స్పష్టంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి యూనిట్‌లో భద్రతా ప్రమాణాలను పరిశీలించే బాధ్యత గల సిబ్బందిని నియమించి, కార్మికులకు తగిన శిక్షణ ఇవ్వాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లే మార్గాలైన ఎమర్జెన్సీ ఎగ్జిట్స్ ఎక్కడ ఉన్నాయో ప్రతి కార్మికునికి స్పష్టంగా తెలిసేలా ఉండాలన్నారు. ఎగ్జిట్ గేట్లు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలని, తాళాలు వేసి ఉంచడం వల్ల ప్రాణ నష్టం సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతి యూనిట్‌లో కనీసం రెండు కంటే ఎక్కువ ఎమర్జెన్సీ ఎగ్జిట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రమాద సమయంలో కార్మికులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ముందస్తు ఎవాక్యుయేషన్ ప్లాన్ సిద్ధంగా ఉండాలని, తాళాలు ఎవరి వద్ద ఉండాలి, ఎవరెవరు బాధ్యత వహించాలి అనే అంశాలపై స్పష్టత ఉండాలని కలెక్టర్ సూచించారు.
దుగ్గిరాలలోని టర్మరిక్ కోల్డ్ స్టోరేజ్ యూనిట్‌లో జరిగిన అగ్నిప్రమాదాన్ని అదుపులోకి తేవడానికి సుమారు 25 రోజులు పట్టిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే, పరిశ్రమల్లో అమ్మోనియా లీకేజీ వంటి ప్రమాదాలు చోటుచేసుకున్నప్పుడు సాంకేతిక నిపుణులు అందుబాటులో లేక ఆలస్యం జరుగుతున్న పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యాలు అత్యవసర సమయాల్లో నిపుణులు వెంటనే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పని చేసే కార్మికులకు తగిన రక్షణ పరికరాలు ( ప్రొటెక్టివ్ గేర్) తప్పనిసరిగా ఇవ్వాలని, ప్రమాద పరిస్థితులను ఎదుర్కొనే శిక్షణ కల్పించాలని తెలిపారు. అమ్మోనియా లేదా క్లోరిన్ వంటి వాయువులు లీక్ అయితే అవి ఎంత మేర వ్యాపిస్తాయి, ఎంతమందిని ఖాళీ చేయించాలి అనే వివరాలతో జిల్లా స్థాయిలో ముందస్తు ప్రణాళిక సిద్ధంగా ఉండాలనిసూచించారు.డోన్ మండలం ఉడుములపాడు గ్రామ సమీపంలోని అగ్రి సోల్ ప్రైవేట్ లిమిటెడ్, నంద్యాల మండలం ఉడుమాల్‌పురం ప్రాంతంలోని ఎస్పీ ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్ పరిశ్రమల నుంచి వచ్చే దుర్వాసన కారణంగా అక్కడ నివాసాలు నిర్మించుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారని పేర్కొన్నారు. పరిశ్రమలు కాలుష్య నియంత్రణ ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని పరిశ్రమలు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేసి, కార్మికుల ప్రాణ భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.అంతకుముందు డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి పరిశ్రమల్లో సంభవించే ప్రమాదాల రకాలు, వాటి నివారణ చర్యలు, ప్రమాదం సంభవించినప్పుడు వివిధ శాఖలు తీసుకోవాల్సిన అత్యవసర చర్యలు మరియు విధి విధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిటీకి వివరించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com